ప్రజాశక్తి

శుక్రవారం 1 సెప్టెంబర్ 2023 అనంతపురం



రైతుకు రక్షక తడి

వర్షాభావంతో ఎండుతున్న పంటలు

రక్షక తడులిచ్చి ఆదుకోవచ్చని చూపుతున్న ఎఎఫ్ ఎకాలజీ

పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టరు గౌతమి



నీటిట్యాంకుతో పంటకు నీరందిస్తున్న రైతు



పంటకు రక్షక తడి ఇవ్వటాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమి, తదితరులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ఖరీఫ్‌లో వేసిన పంట వాడిపోయే దశకు చేరుకుంటోంది. మరో వారం రోజులు ఇదే వాతావరణ పరిస్థితులు కొనసాగితే పంట మొత్తం ఎండిపోయే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇటువంటి తరుణంలో పంటను రక్షించుకునేందుకున్న మార్గాలను రైతులు అన్వేషిస్తున్నారు. దీనికి ఆక్షన్ ఫెటర్నా (ఎఎఫ్ ఎకాలజీ) సంస్థ ప్రత్యామ్నాయ మార్గాలను కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా చేసి చూపుతోంది. వర్షాభావంతో ఎండుతున్న పంటలకు రక్షక తడిని అందివ్వడం ద్వారా పంట జీవితకాలాన్ని కొంత పెంచేందుకు వీలుంటుందని చేసి చూపుతున్నారు. దీన్ని జిల్లా కలెక్టరు గౌతమి బుధవారం పరిశీలించారు. కూడేరు మండలంలోని జల్లిపల్లి గ్రామం పరిధిలో ఎండుతున్న పంటలకు ట్యాంకర్లు, మొబైల్ డ్రిప్ పద్ధతి, వాటర్ షేరింగు విధానాల్లో రక్షించేందుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. అక్కడి రైతులతో వర్షాభావ పరిస్థితుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులు తమ బాధలను కష్టాలను కలెక్టరుకు వివరించారు. ఇందులో కొంత మంది రైతుల బాధలు ఈ విధంగానున్నాయి...

జిల్లాలో తీవ్రమైన పరిస్థితులు

జిల్లాలో ఈ ఏడాది సాధారణం కంటే సాగు విస్తీర్ణం తక్కువ అయింది. సాధారణ సాగు 3.70 లక్షల హెక్టార్లు అయితే ఇప్పటి విత్తనం పడింది 2.49 లక్షల ఎకరాల్లో మాత్రమే. సాధారణంలో 67 శాతం మాత్రమే సాగైంది. వేసిన పంట కూడా చాలా చోట్ల వాడబడుతోంది. జల్లిపల్లి రామాంజినమ్మ అనే రైతు పది ఎకరాల్లో సాగు చేసిన కొర్ర పంట కూడా ఎండిపోతోంది. తక్కువ సమయంలో వచ్చే ఇటువంటి పంటలు కూడా దెబ్బతింటున్నాయి. సుమారు నలభై రోజులుగా వర్షం లేదు. జిల్లాలో నెలకొన్న పరిస్థితులు ప్రభుత్వానికి నివేదిస్తున్నాం.

ఉమామహేశ్వరమ్మ,
జిల్లా వ్యవసాయాధికారి



పంటకు తడి ఇవ్వటానికి రైతు బాడుగకు తెచ్చుకున్న నీటిట్యాంకు

వర్షాల్లేవు...బోరు వేస్తే నీరు పడలేదు



పది ఎకరాల్లో ఆముదం, కంది పంట వేశాము. సుమారు రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టాము. పంట మొల కెత్తినప్పటి నుంచి వర్షాలు పడలేదు. పెట్టిన పెట్టుబడి మొత్తం పోతుందని పంటను ఏదో రకంగా కాపాడుకుందామని రెండు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి బోర్లు వేశాము. చుక్క నీరు పడలేదు. ఇక చేసేది లేక పంటను ఏదో రకంగా కాపాడుకుందామని ప్రయత్నిస్తే లాభం లేకుండాపోయింది. అదే సమయంలో ఎఎఫ్ ఎకాలజీ వారొచ్చి పక్కనున్న రైతును ఒప్పించి వారికున్న బోరులోని నీళ్లు మాకేచ్చే విధంగా కృషి చేశారు. దీంతో పంటకు ఇప్పుడు నీళ్లు పెడుతున్నాం. ఏదో రకంగా పెట్టిన పంటను కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నాం.

శ్రీదేవి,
మహిళా రైతు జల్లిపల్లి

వేరుశనగ ఎండిపోవడంతో తొలగించాం



వేరుశనగ పంటను ఐదు ఎకరాల్లో వేశాం. సుమారు రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టాం. పంట మొలకెత్తాక చినుకు పడలేదు. పంటను కాపాడుకునేందుకు రెండు బోర్లు వేశాం. అయినా నీళ్లు పడలేదు. పంట మొత్తం ఎండిపోయే దశకు రావడంతో కట్టె అయినా పశుగ్రాసానికి మిగులుతుందని తొలగించాం. ప్రభుత్వమే తమను ఆదుకోవాలి.

రాజేశ్వరి,
మహిళా రైతు , జల్లిపల్లి

నాలుగు వేల ఎకరాలకు రక్షక తడులిచ్చాం



తాము పనిచేస్తున్న ఎనిమిది మండలాల్లో నాలుగు వేల ఎకరాల్లో పంటను రక్షించేందుకు రక్షక తడులిచ్చాం. ట్యాంకర్లు, మొబైల్ డ్రిప్, రైతుల పరస్పర సహకారంతో పంటలను రక్షించాం. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది చాలదు. ప్రభుత్వం కూడా పంటల రక్షణపై దృష్టి సారించాలి. ఒక తడి అందించినా పంటను రక్షించిన వారమవుతాం. ఆ తరువాత ఒక వర్షమెచ్చినా రైతుకు నష్టం జరగకుండా ఉంటుంది.

వైవి.మల్లారెడ్డి,
ఎఎఫ్ ఎకాలజీ కేంద్రం

పంటల పరిస్థితిపై ప్రభుత్వానికి నివేదిస్తున్నాం



జిల్లాలో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 2019 నుంచి కరువు మండలాలే లేకుండా ఉన్నాయి. ఈసారి కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆగస్టు వర్షాభావం తీవ్రంగా నెలకొంది. సుమారు 22 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి. పంటలు కూడా వాడపట్టే దశకు వస్తున్నాయి. ఈ సమయంలోనే ఏ రకంగా పంటలను సంరక్షించ వచ్చున్నది పరిశీలించేందుకే జల్లిపల్లి గ్రామాన్ని సందర్శించాం. ఎఎఫ్ ఎకాలజీ వారు రక్షక తడుల ద్వారా పంటను రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే పద్ధతుల్లో ఇతర ప్రాంతాల్లోని రైతులు ఒకరినొకరి సహకరించకుని వాటర్ షేరింగు ద్వారాగాని, ట్యాంకర్ల ద్వారాను ఆదుకునేందుకు ముందుకు రావాలి. జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తున్నాం. ఏది ఏమైనా ఉన్న పంటను రక్షించడం, విత్తనం వేయని ప్రాంతాల్లో వాతావరణం కొంత అనుకూలించాక ప్రత్యామ్నాయ పంటల సాగు చేసుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టడం జరుగుతుంది.

గౌతమి,
జిల్లా కలెక్టరు



సమరభేరిలో మాట్లాడుతున్న రాంభూపాల్

మోడీది ప్రజావ్యతిరేక పాలన

సిపిఎంరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి-అనంతపురం

నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాం భూపాల్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ ప్రజలను చైతన్య చేయడానికి చేపట్టిన సిపిఎం సమరభేరి కార్యక్రమం నగర కార్యదర్శి ఆర్.వి నాయుడు ఆధ్వర్యంలో గురువారం స్థానిక కళ్యాణదుర్గం రోడ్డు కూడలిలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాం భూపాల్ మాట్లాడుతూ సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 30 నుండి వచ్చే నెల నాలుగో తేదీ వరకు సమరభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అధిక ధరలను తగ్గించాలని,నిరుద్యోగ సమస్యను నివారించాలని, విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ భారత దేశ ప్రజానీకానికి మొండి చేయి చూపారని విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వడం మానిన కేంద్రం తొమ్మిది సంవత్సరాలలో 1.34 కోట్ల ఉద్యోగాలు తొలగించిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చేటప్పటికి వంట గ్యాస్ ధర 450 రూపాయలు ఉండగా ఇప్పుడు 1200 రూపాయలు అయిందన్నారు. గ్యాస్ ధరలను 400 రూపాయలకు తగ్గించి ప్రతి కుటుంబానికి సంవత్సరానికి నాలుగు సిలిండర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అడుగులకు మడుగులు ఒత్తుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి ఆర్ వి నాయుడు, కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలు, ముత్తుజా, కమిటీ సభ్యులు ఓబులేసు, ఆదినారాయణ, ఐద్వా నాయకురాలు రామంజినమ్మ, లక్ష్మీదేవి, మున్సిపల్ యూనియన్ నగర కార్యదర్శి తిరుమలేశు సిఐటియు అధ్యక్షులు గురురాజు, భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఆజాము, ఆదినారాయణతో పాటు హమాలీలు, ఆటో డ్రైవర్లు, పంచాయతీ కార్మికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు, వెండర్లు

కొనసాగిన డాక్యుమెంట్ రైటర్లు, వెండర్ల నిరసన

ప్రజాశక్తి-ఉరవకొండ

డాక్యుమెంట్ల రూపకల్పన విధానాన్ని ఆన్‌లైన్‌లో తీసుకురావడాన్ని నిరసిస్తూ గురువారం రెండవ రోజు ఉరవకొండలోని రిజిస్ట్రార్ కార్యాలయం ముందు డాక్యుమెంట్ రైటర్లు, వెండర్లు నిరసనను కొనసాగించారు. ఈ సందర్భంగా యూనియన్ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానానికి నిరసనగా రెండు రోజులపాటు తాము పెన్‌డౌన్ చేసి నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ డాక్యుమెంట్ తయారు చేసుకుని చలానా చెల్లించి టైం స్లాబ్ ఏర్పాటు చేసుకుని రిజిస్ట్రేషన్ కార్యాలయంలోగానీ, గ్రామ, వార్డు సచివాలయంలోగానీ రిజిస్ట్రేషన్ చేసుకునే విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. దీనివల్ల అమ్మకందారులను, కొనుగోలుదారులను కూడా మోసం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అంతేకాకుండా ఈ కొత్త విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వం డాక్యుమెంటరీ రైటర్ల కడుపు కొడుతుందని వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా నూతన విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు, వెండర్లు సంఘం నాయకులు బాలచంద్ర, అల్లా బకాష్, అఖిల్, ఎసి.పవన్, అశోక్, చాంద్, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి

సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్

ప్రజాశక్తి-ఉరవకొండ

ప్రజలపై భారాలు మోపుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బిజెపి, వైసిపి పార్టీలను భూస్థాపితం చేసే వరకూ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో మతోన్మాద విధానాలతో అల్లర్లు సృష్టిస్తూ ప్రజాస్వామ్య విధానాలను నీరుగారిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను అదుపు చేయడంలో విఫలమయ్యాయన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగ సమస్యను సష్టించి నిరుద్యోగ జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. సిఎం జగన్ ప్రతిపక్షంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామాంజనేయులునాయక్, సిద్ధప్ప, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతులు అభివృద్ధి సాధించాలి

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

సంచార జాతుల ప్రజలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సంచార జాతుల 70వ విముక్తి దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ సంచార జాతులను గత ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. కనీసం వారిని గుర్తించడానికి కూడా ఎవరికీ మనసొప్పలేదన్నారు. కానీ వైసిపి అధినేత జగన్ అధికారంలోకి వచ్చాక సంచార జాతుల అభివృద్ధికి అనేక పథకాలు తీసుకొచ్చారన్నారు. ప్రత్యేక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసి ఐదు కార్పొరేషన్ల ద్వారా వారి అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబిసి బెస్త కురుబ కార్పొరేషన్ డైరెక్టర్లు జోగి వెంకటేష్, రమణ, గోవిందు, సంచార జాతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుళ్లాయప్ప, ఎంపిటిసి జోగి మంజుల, నాయకులు జోగి భీమన్న, సంచార జాతుల సంఘం నాయకులు జోగిరాయుడు, మొండిబండ మారిన కాటిపాపల సంఘం నాయకులు నాయకులు పక్కీరప్ప, శ్రీరాములు, సంఘం నాయకులు గోపీస్వామి, బాలసంత సంఘం నాయకులు మహేష్ దేవా, బుడుగుక్కల సంఘం నాయకులు శీన, తోలుబొమ్మలాట సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

అభివృద్ధిపథంలో సహకార కేంద్ర బ్యాంకు

ఎడిసిసి ఛైర్‌పర్సన్ లిఖిత



సమావేశంలో మాట్లాడుతున్న ఎడిసిసిబి ఛైర్‌పర్సన్ లిఖిత

ప్రజాశక్తి-అనంతపురం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధి వైపుగా అడుగులు వేస్తోందని బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత తెలిపారు. ఎడిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయంలో గురువారం బ్యాంకు పాలికవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల అభివృద్ధికి చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం ఉన్న ఇద్దరు ప్రొఫెషనల్ డైరెక్టర్ల స్థానంలో కొత్తగా ఐదుమందిని నియమించుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. నాబార్డు, ఆప్కాబ్ వారు 2022-23లో బ్యాంకు లావాదేవీలను తనిఖీ చేసి నివేదికను పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంతో బ్యాంకు పాలికవర్గం జనార్ధనరెడ్డి, రామంజనేయులు, హైదర్‌వలి, ఈశ్వరరెడ్డి, ప్రొఫెషనల్ డైరెక్టర్ రమణమూర్తి, ఆప్కాబ్ ప్రతినిధి రావంచ్, సిఇఒ ఎబి.రాంప్రసాద్, జనరల్ మేనేజర్ సురేఖారాణి, విజయం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, అమ్మాయిల భద్రతకు 'దిశా' భరోసా

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

మహిళలు, అమ్మాయిల భద్రత దిశా యాప్ బాధ్యత అని దిశా పోలీస్‌స్టేషన్ సీఐ చిన్నగోవిందు అన్నారు. ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురువారం స్థానిక కెఎస్‌ఆర్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా దిశా యాప్ డౌన్‌లోడ్, రిజిస్ట్రేషన్, పోక్సో చట్టం, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, బాల్య వివాహాలు-అనర్థాలు, లైంగిక వేధింపులు, మహిళా రక్షణ చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ పోలీసు అధికారి, టూటౌన్ ఎఎస్‌ఐ శ్రీనివాసులు, దిశా మహిళా పోలీసు సిబ్బంది, వన్‌స్టాప్ సఖి సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

పౌరహక్కులకు భంగం కలిగిస్తే చర్యలు : డీఎస్పీ

ప్రజాశక్తి-ఉరవకొండ




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ నర్సింగప్ప

పౌర హక్కులకు భంగం కలిగిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని గుంతకల్లు డీఎస్పీ నర్సింగప్ప హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామం ఎస్సీ కాలనీలోని ఆర్డీటీ పాఠశాలలో పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పౌర హక్కులకు భంగం కలిగించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలన్నారు. గ్రామాల్లో సోదరభావంతో ఐకమత్యంతో మెలగాలన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన హోంగార్డు నరసింహను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ అర్బన్ రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు హరినాథ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఎపి. నరసింహారావు సేవలు అభినందనీయం

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆరేపల్లి శ్రీదేవి

ప్రజాశక్తి-అనంతపురం




ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఫార్మకాలజీ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ ఎపి నరసింహారావును సన్మానిస్తున్న వైద్యులు

ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఫార్మకాలజీ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ ఎపి నరసింహారావు సేవలు మరువలేనివని వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆరేపల్లి శ్రీదేవి కొనియాడారు. నరసింహారావు పదవీ విరమణ సందర్భంగా గురువారం స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ ఎపిఎన్.రావు 28ఏళ్లుగా కొత్తచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడిగా, టిబి, చెస్ట్ వైద్య నిపుణుడిగా, ఫార్మకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్‌గా ఎనలేని సేవలు చేశారన్నారు. ఆయన నవ్వుతూ, నవ్విస్తూ పని చేయించే అతి తక్కువ మంది డాక్టర్లలో ఏపీఎన్ రావు ప్రథమ వరుసలో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు, ఎపిజిడిఎ అధ్యక్షులు రామస్వామినాయక్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎల్ సుబ్రమణ్యం, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ షారోన్ సోనియా, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ఎండ్లూరి ప్రభాకర్, మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ నాగరత్నమ్మ, ఎపిజిడిఎ సభ్యులు వైఎంఎస్ ప్రసాద్, జగన్మోహన్‌రెడ్డి, హరిహరప్రసాద్, లెక్కల శ్రీదేవి, ప్రొఫెసర్లు సరళ, శాంతిరెడ్డి, భవాని, శ్రావణి, ఉమామహేశ్వరరావు, శ్రీధర్, రామస్వామి, ఉమాదేవి, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించలేని సమావేశాలెందుకు..?

అధికారులపై కౌన్సిలర్ల ధ్వజం

ప్రజాశక్తి-గుత్తి



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

ప్రతినెలా అజెండాలు రూపొందిస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నారు తప్ప సమస్యలు పరిష్కరించిన పాపానపోలేదని పలువురు కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సభా మందిరంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు సమస్యలపై అధికారులను నిలదీశారు. ముఖ్యంగా వార్డుల్లో తాగునీటి సమస్యపై సమాధానం చెప్పలేకపోతున్నామని కౌన్సిలర్ ఖాజఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లు వేయడానికి బడ్జెట్ లేదని మున్సిపల్ ఎఇ సాయినాథ్ అనడంతో పలువురు కౌన్సిలర్లు మండిపడ్డారు. అజెండాలోని అంశాలను ఎన్ని నెరవేర్చారు, అభివృద్ధి పనులు ఎక్కడ చేశారో వార్డుల వారీగా జాబితా ఇవ్వాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బి.వరలక్ష్మి డిమాండ్ చేశారు. వీటితోపాటు అనేక సమస్యలపై గళమెత్తారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఓ వెంకటరెడ్డి, ఆర్ఐలు షేక్షావలి, రామాంజనేయులు, సచివాలయాల అధికారి ఇమామ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

సిపిఎం 'సమరభేరి'లో నాయకులు



బుక్కరాయసముద్రం మండలంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎం.బాలరంగయ్య, రామాంజనేయులు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి కార్యక్రమం గురువారం మండలంలో సాగింది. ఇందులో భాగంగా మండలంలోని సిద్ధరాంపురం, పసులూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు, పంటలు సాగు చేయని రైతులకు ఎకరాకు రూ.30వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ కోతలను నివారించడంతోపాటు పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగింపు ఆపాలని, పగటిపూట వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వాలని, రైతు బ్యాంకు అప్పులు మాఫీ చేయాలని, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని, 200 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలని, ఎంపిఆర్, పిఎబిఆర్ జలాలతో చెరువులను నింపాలని, హెచ్ఎల్సి ఆధునీకరణ పనులు పూర్తి చేపట్టాలని, 5వ బైపాస్ కాలువ పనులు పూర్తి చేయాలని, రాచేపల్లి లిడ్ క్యాప్‌ను పునరుద్ధరించడంతోపాటు పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికే సమరభేరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి.రామాంజనేయులు, మండల కార్యదర్శి ఆర్.కుళ్లాయప్ప, సిఐటియు నాయకులు నాగేంద్ర, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, పుల్లన్న మండల కార్యదర్శి ఆర్.కుళ్లాయప్ప, రాప్తాడు మండల కార్యదర్శి పోతులయ్య, మండల నాయకులు నాగేంద్ర, పుల్లయ్య, సంజీవరెడ్డి, నాగలింగమయ్య, నెట్టికంటయ్య,వేణుగోపాల్, చెన్నప్ప, రాముడు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గం సమరభేరిలో పాల్గొన్న సిపిఎం నాయకులు

ఆత్మకూరు : సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి జీపుజాతా గురువారం మండల కేంద్రం మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎం. బాలరంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు టి.రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో మరోసారి కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వర్షాలు పడకపోవడంతో చాలామంది పంటలు సాగు చేయలేదన్నారు. మరికొందరు సాగు చేసినా వర్షాలు రాకపోవడంతో ఎండిపోతున్నాయన్నారు. కావున అధికారులు, ప్రభుత్వం స్పందించి ఆత్మకూరును కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, పుల్లన్న, రాప్తాడు కార్యదర్శి పోతులయ్య, మన్నీల రామాంజనేయులు, మండల కార్యదర్శి శివశంకర్, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమడుగూరు : వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి జీపుజాతా గురువారం మండలంలో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మరోసారి కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈసారి సకాలంలో వర్షాలు రాకపోవడంతో సుమారు 4 లక్షల ఎకరాల్లో విత్తనాలు వేయలేదన్నారు. వేసిన పంటలు ఎండిపోతున్నాయన్నారు. కావున పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, వజ్రకరూరు మండల కార్యదర్శి వీరుపాక్షి, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సాకే నాగరాజు, కసాపురం రమేష్, గుత్తి నిర్మలమ్మ, పెద్దవడుగూరు సిపిఎం మండల కార్యదర్శి దస్తగిరి, రైతు సంఘం నాయకులు ఈశ్వర్‌రెడ్డియాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కృష్ణనారాయణ, హమాలీ యూనియన్ నాయకులు పెద్దన్న, పుల్లన్న, నందగోపాల్, శివకుమార్, హరిగోపాల్, తదితరులు పాల్గొన్నారు,

రాయదుర్గం : దేశవ్యాప్తంగా పేద, మధ్య తరగతి ప్రజలను పట్టిపీడిస్తున్న అధిక ధరలు, నిరుద్యోగాన్ని నియంత్రించలేని ప్రధాని మోడీ ప్రభుత్వం తక్షణమే గద్దె దిగాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలతోపాటు గ్యాస్‌ధరలను విపరీతంగా పెంచిందన్నారు. మోడీ ప్రభుత్వానికి ఏమాత్రం



ఆత్మకూరులో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ.నల్లప్ప

చిత్తశుద్ధి ఉన్నా రూ.400కే గ్యాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నాగరాజు, పట్టణ సహాయ కార్యదర్శి మధు, నాయకులు తిమ్మరాజు, ఓబులేష్, ఆంజనేయులు, కృష్ణానాయక్, నగేష్‌నాయక్, రమేష్, శంకర్, ఆంజనేయులు, హారూన్, దాదాపీర్, బొమ్మన, అంజి, రామాంజి, వెంకటే, మంజునాథ, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.కృష్ణమూర్తి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కసాపురం రమేష్ విమర్శించారు. నిత్యావసర వస్తువులు, పెట్రో ధరలు, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి జీపుజాతా గురువారం గుత్తికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 గంటల పాటు పంట పొలాలకు సక్రమంగా విద్యుత్తును సరఫరా చేయాలన్నారు. ఎండిపోతున్న పంటలకు ఎకరాకు రూ.50 వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు వి.నిర్మల, మండల కార్యదర్శి బి.రామకష్ణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రమేష్, నాగరాజు, తిమ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గుత్తి మండలంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

నేరాలు ఘోరాలు

పోలీసుల అదుపులో ఏటిఎం దొంగ

గుత్తి : పట్టణంలోని బస్టాండ్ వద్ద గురువారం ఏటీఎం దొంగను స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. తొండపాడు చెందిన పెద్దక్క స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో డబ్బు డ్రా చేయడానికి వెళ్లింది. హర్యానాకు చెందిన నలుగురు దుండగులు అక్కడికి చేరుకున్నారు. నలుగురు ఏటీఎం దొంగల్లో ఒకరు ఏటీఎం కేంద్రంలోకి వెళ్లాడు. పెద్దక్క తన ఊరివాడైన అనిల్ కుమార్ కు డబ్బులు డ్రా చేయమని ఏటీఎం కార్డు ఇచ్చింది. అయితే ఏటీఎం దొంగ అనిల్ కుమార్ నుంచి ఏటీఎం కార్డును తీసుకొని డబ్బు డ్రా చేస్తానని తన వద్ద ఉన్న కార్డును ఏమార్చి మరొక ఏటీఎం కార్డును అందజేశాడు. అప్పటికే తన ఖాతాలోని రూ.10వేలు డ్రా అయినట్టు తెలుసుకుని అనిల్ కుమార్ కేకలు పెట్టడంతో ముగ్గురు దొంగలు కారులో పరారయ్యారు. ఓ దుండగుడు పరిగెత్తుతుండగా స్థానికులు బస్టాండ్ వద్ద పట్టుకున్నారు. అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

విద్యుదాఘాతంతో వ్యక్తికి గాయాలు

కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో గురువారం హనుమప్ప అనే వ్యక్తి విద్యుత్‌షాక్ గురయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. కళ్యాణదుర్గం మండలం గరుడాపురం గ్రామానికి చెందిన హునమప్ప ముదిగల్లు గ్రామంలో తమ బంధవుల ఇంటికి వచ్చాడు. అయితే ఇంట్లో విద్యుత్‌లో తలెత్తిన సమస్యను పరిష్కరించడంలో షాక్ తగిలింది. వెంటనే బంధవులు కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డుకు...

ఆత్మకూరు : మండలానికి చెందిన హోంగార్డు నరసింహులు విధుల నిమిత్తం గురువారం ఉరవకొండకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే... మండల కేంద్రానికి చెందిన నరసింహులు విధులకు ఉరవకొండకు వెళ్తుంగా ఉన్నట్టుండి ద్విచక్ర వాహనం కిందికి జింక దూరింది. దీంతో కింద పడి తీవ్రంగా గాపయడ్డాడు. విషయం తెలుసుకున్న ఉరవకొండ సిఐ శేఖర్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వెంటనే మెరుగైన వైద్యం కోసం నరసింహులను అంబులెన్స్‌లో అనంతపురం సవీరా ఆసుపత్రికి తరలించారు.

'యువగళం'తో రాష్ట్రానికి నవశకం

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అపూర్వ స్పందనతో దిగ్విజయంగా ముందుకు సాగుతోందని మాజీమంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం స్థానిక టిడిపి కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకూ సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పేరుతో 200 రోజులు 2700 కిలోమీటర్లు లోకేష్ నడవడం గొప్ప విజయమన్నారు. లోకేష్ యువగళానికీ, జగన్‌రెడ్డి పాదయాత్రకూ చాలా వ్యత్యాసం ఉందన్నారు. రోజు కొన్ని వేల మంది ప్రజలను కలవడంతోపాటు అన్ని వర్గాల వారితో సమావేశాలు లోకేష్‌బాబు నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడి, వాళ్ల సమస్యలు తెలుసుకుని, అభిప్రాయాలను పంచుకుని రాష్ట్రానికి ఉజ్వలమైన దశను, దిశను నిర్దేశించడానికి కృషి చేస్తున్నారన్నారు. యువగళం పాదయాత్ర సమకాలీన ఉద్యమ చరిత్రలో ఓమైలు రాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు హనుమంతు, గిరిమల్లప్ప, హనుమంతురెడ్డి, బలరామిరెడ్డి, లాలెప్ప, మున్సిపల్ వార్డు సభ్యురాలు ప్రశాంతి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు కేశవరెడ్డి, ఆనంద్‌రాజు, నాగరాజు, పురుషోత్తం, సన్నన్న, సర్పంచి జయరామ్‌చౌదరి, ఎంపిటిసి గంగాధర్, మల్లికార్జున, మాజీ కౌన్సిలర్లు హనుమంతు, వెంకటేశులు, శివ, జీలాన్, మహబూబ్‌బాషా, వన్నారెడ్డి, తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గంలో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్న మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు

అనంతపురం : నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి బీసీ సెల్ ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా 200 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మీనరసింహులు, నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజె నాగరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, బ్యాళ్ల నాగేంద్ర, కడియాల కొండన్న, వడ్డే సుంకన్న, వన్నూరు, శ్రీనివాసులు, మల్లికార్జున, నరేంద్ర, పుల్లన్న, బొమ్మినేని శివ, వెంకటేశు, వడ్డే మురళి, మంజునాథ, కుళ్లాయి, చెరుకుతోట పవన్, జానపాటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు : నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి ఆధ్వర్వర్యంలో గురువారం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే హనుమంతురాయచౌదరి ఆధ్వర్యంలో బసంపల్లి నుంచి శెట్టూరు మండల కేంద్రం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చౌళం మల్లికార్జున, కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, టిడిపి యువనేత ఉన్నం మారుతీచౌదరి, మాజీ మండల కన్వీనర్లు గురుప్రసాద్, తిప్పారెడ్డి, రంగప్ప, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



శెట్టూరులో పాదయాత్ర చేస్తున్న టిడిపి నాయకులు

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో కట్టెలపై విద్యుత్ తీగలు ఏర్పాటు చేసుకున్నారని, వెంటనే విద్యుత్ స్తంభాలు మంజూరు చేసి విద్యుత్ లైన్లు వేయాలని జనసేన పార్టీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనఘోష-జనసేన భరోసా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరామిరెడ్డి కాలనీ ఏర్పడి 20 ఏళ్లయినా మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే కాలనీలో పాఠశాలలు, విద్యుత్, తాగునీటి వసతులు కల్పించానలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దేవేంద్ర, మణి, రమేష్, బోగేష్, ప్రియతం, రూపేష్, తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని కొత్తూరులో ఉన్న స్వీట్ సేవియర్స్ ఛారిటబుల్ ట్రస్టుకు చెందిన వృద్ధ, అనాథాశ్రమంలో శాంతిప్రియ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం చేశారు. శాంతిప్రియ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఎం.శాంతిప్రియ పుట్టినరోజుతోపాటు రక్షాబంధన్ వేడుకలను పురస్కరించుకుని స్వయానా డాక్టర్ శాంతిప్రియ వృద్ధులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు తిరుపతినాయుడు, మురళి, విరుపాక్షిరెడ్డి, జిలాన్, జాకీర్, ఎపి రాష్ట్ర పెన్షన్ల సంఘం మండల అదనపు కార్యదర్శి జన్నే కుళ్లాయిబాబు, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్, శాంతిప్రియ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న డాక్టర్ శాంతిప్రియ

పురాతన ఆలయం పరిశీలన

ప్రజాశక్తి-శింగనమల

మండల కేంద్రంలోని అతి పురాతన ఆత్మరాములస్వామి ఆలయాన్ని దేవదాయ శాఖ రామాలయం ఇన్‌ఛార్జి ఢిల్లీరెడ్డి, పండిట్ వేణుగోపాల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ అధికారులు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న అతి పురాతనమైన రామాలయాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డి దంపతులు గతేడాది దేవాదాయ శాఖను కోరారు. త్వరలో రామాలయం ఆలయాన్ని ఒంటిమిట్ట రామాలయం మాదిరి నిర్మిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివశంకర్‌రెడ్డి, బెస్త సంఘం గోపాల్, వైసిపి డీలర్ మల్లికార్జున్‌రెడ్డి, జగన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మునెప్ప, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడికి సన్మానం



శివకుమార్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గుమ్మఘట్ట : మండలంలోని కృష్ణాపురం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న జి.శివకుమార్‌ను పాఠశాల కాంప్లెక్స్ హెచ్‌ఎం ఈశ్వరయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి మాట్లాడుతూ శివకుమార్ అధ్యాపకుడిగా పని చేసిన అనతికాలంలోనే పిల్లలతో మమేకమూ విద్యా బోధన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిటిపి ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, తాళ్లకెర టీచర్ నాగేంద్ర, రాధా, గోనబావి టీచర్ శశికళ, హేమావతి, ఎంఆర్‌సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

4న కుళ్లాయిస్వామి చక్కెర వేలంపాట

నార్పల : మండల పరిధిలోని గూగూడు కుళ్లాయిస్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన చక్కెరను ఈనెల 4న ఆలయ ఆవరణలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారిణి సాకేతపురం శోభ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనాలనుకునే వ్యక్తులు రూ.20వేలు ధరావత్తు చెల్లించి పాల్గొనాలని కోరారు.

నార్పల ఇఒఆర్‌డికి ఉద్యోగోన్నతి

నార్పల : మండలంలో ఇఒఆర్‌డిగా పని చేసిన లక్ష్మీనరసింహ ఉద్యోగోన్నతిపై బదిలీ అయ్యారు. ఈమేరకు ఎంపిడిఒగా పదోన్నతి కల్పిస్తూ అన్నమయ్య జిల్లాకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీచేశారు. లక్ష్మీనరసింహ మండల ఇఒఆర్‌డిగా విధులు నిర్వహిస్తూ మండలవ్యాప్తంగా అధికారులు ప్రజాప్రతినిధులు, ప్రజలతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ మన్ననలు పొందుతున్నాడు. ఉద్యోగోన్నతిపై బదిలీ కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వివాహానికి ఆర్థికసాయం

శింగనమల : మండల పరిధిలోని తరిమెలకు చెందిన భూమిపోగుల లక్ష్మీదేవి, రామకృష్ణ కుమారుడు రామాంజనేయులు వివాహానికి తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు గురువారం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు కుమార్, పుల్లయ్య, సుశర్మ, సోము, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'కు దరఖాస్తు చేసుకోండి

పుట్లూరు : ప్రభుత్వం నిర్వహించే ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు శుక్రవారం నుంచి ఈనెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ యోగానందరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాలీబాల్‌కు 12 మంది, కబడ్డీ 12 మంది, కోకో 15 మంది, బ్యాడ్మింటన్‌కు ఇద్దరు, క్రికెట్‌కు 16 మంది చొప్పున టీంగా ఏర్పడి ఆటల పోటీలకు హాజరుకావాలని కోరారు.

వసతి గృహానికి ఫ్రిడ్జ్, వాటర్ ఫిల్టర్ వితరణ

అనంతపురం : నగరంలోని పోలీస్ ట్రైనింగ్ కళాశాల సమీపంలో ఉన్న రెయిన్‌బో బాలికల వసతి గృహానికి ప్రముఖ డాక్టర్ దంపతులు దుర్గాప్రసాద్, స్వాంతన దుర్గాప్రసాద్ కలిసి రూ.30 వేలు విలువజేసే ఫ్రిడ్జ్, వాటర్ ఫిల్టర్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాంతన దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి అనాథ బాలబాలికలకు తమవంతు సాయం చేసినట్లు తెలిపారు. ఇలాంటి సేవల ద్వారా ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు.

ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

అనంతపురం క్రైం : ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టిఎ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో దాదాపు 40 నుంచి 50 వేల మంది టీచర్లు మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారుల అలసత్వం వల్ల ఆగస్టు నెల జీతం సకాలంలో అందుకునే అవకాశాన్ని కోల్పోయారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

దళారులను నమ్మకండి..

గుత్తి : ఎపి ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఎలాంటి ఉద్యోగ ఖాళీలు లేవని, దళాలను నమ్మి మోసపోవద్దని ప్రిన్సిపల్ ఎన్.ఉషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల, కళాశాలలో ఖాళీలు ఉన్నాయని కొందరు ఉద్యోగాల కోసం దళారులను ఆశ్రయించి దగాపడం తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే పాఠశాలలో ప్రవేశం కోసం విద్యార్థులు అడ్మిషన్లు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ట్రాఫిక్ స్టేషన్‌కు బారికేడ్లు వితరణ

అనంతపురం క్రైం : ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఉపయోగించే బారికేడ్లను ట్రాఫిక్‌స్టేషన్‌కు విరాళంగా అందించారు. నాగార్జున సిమెంట్ కంపెనీ మేనేజర్ సాంబశివారెడ్డి గురువారం 20 నూతన బారికేడ్లను ట్రాఫిక్ సీఐ వెంకటేష్‌నాయక్‌కు అందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బారికేడ్లపై ముద్రించిన ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

రైతులకు టార్పాలిన్లు పంపిణీ

ఉరవకొండ : మండలంలోని నేరమెట్ల, బూదగవి, వ్యాసాపురం, వెలుగొండ గ్రామాల్లో గురువారం స్థానిక రైతుభరోసా కేంద్రంలో 50 మంది రైతులకు 40 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు, స్ప్రేయర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ అమృతరాజు మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రతా పథకం కింద మంజూరైన వీటిని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లావ్యాప్తంగా 'సివిల్ రైట్స్ డే'

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీసులు గురువారం జిల్లావ్యాప్తంగా సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవం) నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సంబంధిత పోలీసులతోపాటు రెవెన్యూ, సాంఘిక సంక్షేమ శాఖ, గ్రామ సచివాలయ కార్యదర్శులు సంయుక్తంగా వెళ్లి రాజ్యాంగంలోని చట్టాలు, పౌరహక్కుల గురించి అవగాహన కల్పించారు.



వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

వాహనాల తనిఖీలు..

ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. మద్యం, గంజాయి, నిషేధిత గుట్కా వంటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు చేపట్టారు. అంతేకాకుండా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించని వాహన చోదకులపై చర్యలు తీసుకున్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ మేజర్ పంచాయతీ పరిధిలో రూ.25లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి గురువారం భూమిపూజ చేశారు. ముందుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కింద మంజూరైన రూ.20 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రెయినేజీ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం స్థానిక బాలికల గురుకుల పాఠశాల (సాయి నగర్), వాల్మీకి కల్యాణ మండపం వెనుక నిర్మిస్తున్న పైప్‌లైన్ పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమణ, సర్పంచి లలిత, ఎంపిపి చంద్రమ్మ, జడ్పిటిసి పార్వతమ్మ, వైస్ ఎంపిపి నరసింహులు, కురుబ, ఎంబిసి కార్పొరేషన్ల డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేష్, పిఎసిఎస్ ఛైర్మన్ వడ్ల షేక్షావలి, మాజీ జడ్పిటిసి తిప్పయ్య, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు,ఎంపిటిసిలు మంజుల, ఈడిగా ప్రసాద్, హొన్నూరుసాబ్, తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

గోపాలకృష్ణ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన

ఉరవకొండ : పట్టణంలోని దేవాంగ కల్యాణ మండపం వెనుక వైపు జాతీయ రహదారికి పక్కన నూతనంగా నిర్మించిన గోపాలకృష్ణ ఆలయంలో గురువారం మహాగణపతి సమేత గోపాలకృష్ణ విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ స్థాపన, శిఖర కలశ ప్రతిష్టాపన తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

గుజిరీలపై ఆకస్మిక దాడులు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

అనంతపురం రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ కె.ఈశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ఉన్న గుజిరీలపై ప్రాంతీయ, అమలు అధికారులు గురువారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా దుకాణాల్లో వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన జీఎస్టీ, ట్రేడ్, లేబర్ లైసెన్సులు, లీగల్ మెట్రాలజీ సర్టిఫికెట్లు, బిల్లు బుక్కులు, ఈవే ఇన్వాయి సెస్, స్టాకు రిజిష్టర్లను పరిశీలించారు. ఈ దాడుల్లో ఐఒపిఎస్ ఎం.రామారావు, డిఇఇ యోగేష్‌బాబు, ఎఒ వాసుప్రకాష్, డిసిటిఒ విజయలక్ష్మి, లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.



గుజిరీలో తనిఖీలు నిర్వస్తున్న అధికారులు

ఎంఇ ఈశ్వరయ్య సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-గుంతకల్లు

దివంగత మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఈశ్వరయ్య సేవలు మరువలేనివని ఛైర్‌పర్సన్ ఎన్.భవాని, కమిషనర్ మల్లికార్జున కొనియాడారు. గురువారం స్థానిక మున్సిపల్ హాలులో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ముందుగా దివంగత మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఈశ్వరయ్య అకాల మరణం చెందడంతో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివంగత ఇంజనీరు ఈశ్వరయ్య పట్టణ అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి, టిడిపి, సిపిఐ కౌన్సిలర్లు, రెవెన్యూ అధికారి నాసిర్‌హుస్సేన్, టౌన్ ప్లానింగ్ అధికారి సత్తార్, మెప్మా పట్టణ ప్రణాళిక అధికారి మోహన్, డిఇలు,ఎఇలు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఎఇ ఈశ్వరయ్యకు నివాళులర్పిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ భవాని

తొలగించిన ఓట్లపై విచారణ

ప్రజాశక్తి-గార్లదిన్నె

మండలంలోని గార్లదిన్నె, ఇల్లూరు గ్రామాల్లో తొలగించిన ఓట్లపై నియోజవర్గ ప్రత్యేక అధికారిణి ఓబులమ్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తొలగించిన ఓట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా అర్హత ఉండి కూడా ఓటరు జాబితా నుంచి తొలగించారా అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉషారాణి, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.




ఓట్ల తొలగింపుపై చర్చిస్తున్న ప్రత్యేక అధికారిణి ఓబుళమ్మ

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

అనంతపురం
ప్రత్యేక అనుబంధం
అనంతపురం

12 పేజీలు | సెప్టెంబర్-2023





ప్రజాశక్తి
అప్రతిహత ప్రస్థానం

నిజాలను నిర్భయంగా రాస్తూ, వాస్తవలను ప్రజలకు అందించడంలో ప్రజాశక్తి ఎప్పుడూ ముందుంటుంది. కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన నిలబడి వారి సమస్యలను ఎలుగెత్తి చాటుతోంది.

వార్త 2లో



ఉన్నత స్థానాలకు నెలవు అనంత జెఎన్‌టియు



వార్త 5లో





తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 78 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 78 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 43 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పునఃప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం ముమ్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. ఇప్పుడు 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.



ప్రజాశక్తి అప్రతిహత ప్రస్థానం

ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు. ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్నప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి.

2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన ధృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్ ప్రారంభం

2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ గేయానంద్, కలెక్టర్ వీరపాండియన్, ఎస్పీ అశోక్‌కుమార్, ప్రజాశక్తి ఎడిటర్ ఎంవిఎస్.శర్మతో పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది.



ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశ పెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

జిల్లాలో పడకేసిన పారిశ్రామిక రంగం



కొత్త పరిశ్రమల జాడలేదు..
మూతబడిన పరిశ్రమల ఊసు లేదు..
ఆందోళనలో నిరుద్యోగ యువత

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పారిశ్రామికంగా అనంతపురం ఎదగడానికి అవసరమైన అన్ని వనరులూ ఉన్నా పాలకుల చిత్తశుద్ధి లోపం కారణంగా వెనుకబడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తగా ఏర్పాటైన అనంతపురం జిల్లాలో భారీ, మధ్య తరహా పరిశ్రమలు కేవలం 16 మాత్రమే ఉన్నాయి. వీటిలో మధ్య తరహా పరిశ్రమలు 79, సూక్ష్మ పరిశ్రమలు 357 ఉండగా వీటన్నింటిలోనూ కేవలం 20 వేల మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారు. గతంలో ఉన్న పరిశ్రమలు మూతపడంతో వేలాది మంది ఉపాధి కోల్పోయారు. వీటిని తెరిపిస్తామని ప్రతి ఎన్నికల సమయంలో హామీలు ఇస్తున్నారు తప్ప ఆచరణ మాత్రం చేయడం లేదు. ఉన్న పరిశ్రమల్లోనూ సిమెంటు, స్టీల్ పరిశ్రమలే ఉన్నాయి. తాడిపత్రి ప్రాంతంలో పెన్నా, అల్ట్రాటెక్, సాగర్ సిమెంటు పరిశ్రమలు, ఆర్జీస్ స్టీల్ పరిశ్రమలు ఉన్నాయి. తక్కినవి చూస్తే బొమ్మనహాల్, డీ.హీరేహాళ్ ప్రాంతంలో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలు ఉన్నాయి. మిగిలినవి చిన్న, సూక్ష్మ స్థాయి పరిశ్రమలే ఉన్నాయి. గతంలో ఉమ్మడి జిల్లాలో కియా పెద్ద పరిశ్రమ ఉన్నప్పటికీ అది సత్యసాయి జిల్లాలోకి పోవడంతో ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి కల్పించే ఒక్క పరిశ్రమ లేదు.



మూతబడిన గుంతకల్లు స్పినింగ్ మిల్లు

ప్రాంతం	మూతపడిన పరిశ్రమలు	ఉపాధి కోల్పోయిన కుటుంబాలు
గుంతకల్లు	స్పిన్నింగు మిల్లు	200
గుంతకల్లు	స్లీపర్ కోచ్ ఫ్యాక్టరీ	300
రామగిరి	గోల్డ్‌మైన్స్	500
అనంతపురం	ఎపి లైటింగ్స్	500
అనంతపురం	డాల్డా ఫ్యాక్టరీ	300
అనంతపురం	పట్టాభి ఫోర్డు	80
ఉరవకొండ	మినీ స్పిన్నింగు మిల్లు	50
ఉరవకొండ	షీట్ మెటల్ వర్క్సు	50

మాటలకే పరిమితమైన కుదురేముఖ్..

డీ.హీరేహాళ్ మండలంలో నేమకల్లు వద్ద కుదురేముఖ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నట్టు 2012లో అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. ఈమేరకు మూడు ప్రభుత్వరంగ సంస్థలు, ఎపిఎండిసి, రాష్ట్రీ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్, కుదురేముఖ్ త్రైపాక్షిక ఒప్పందం సైతం చేసుకున్నాయి. డీ.హీరేహాళ్ మండలంలోని ఇనుప గనుల్లో తవ్వకాలతోపాటు, ముడి ఇనుము తయారు చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. అయితే ఈ పరిశ్రమకు అవసరమైన గనుల కేటాయింపు జరగలేదు. దీంతో ఒప్పందం కేవలం సంతకాలకే పరిమితమైంది. అనుకున్న ప్రకారం ఈ పరిశ్రమ ఏర్పాటై ఉంటే విశాఖ ఉక్కుకు అవసరమైన ముడి ఇనుము లభించడంతోపాటు అనంతపురం జిల్లాలో మూడు వేల మందికి ఉపాధి లభించే అవకాశాలుండేవి.

గుంతకల్లు స్పిన్నింగు మిల్లు తెరిపిస్తామని హడావుడి

వైసిపి అధికారంలోకి వచ్చాక ఎంపి రంగయ్య గుంతకల్లు స్పిన్నింగు మిల్లును తెరిపించే చర్యలు చేపట్టినట్లు హడావుడి చేసినా తర్వాత పట్టించుకోలేదు. అప్పట్లో ఒక సంస్థ ప్రతినిధులు కూడా వచ్చి చూసి వెళ్లారు. కానీ 'ఎక్కడ వేసిన గొంగళి' అక్కడే విధంగా తయారైంది. ఇప్పుడు ఆ ఊసే ఎత్తేవారు కరువయ్యారు. ఎన్నికలు వచ్చిన ప్రతి సందర్భంలో స్పిన్నింగు మిల్లు అంశం తెరపైకి వస్తుంది. ఆ తర్వాత ఎవరూ పట్టించుకునే వారు ఉండటం లేదు.

బంగారు, వజ్రాల అన్వేషణకు సాగుతున్న కసరత్తు

రామగిరిలో మూతబడిన గోల్డ్ మైన్సులో తవ్వకాలు మొదలుపెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు ఈ ఏడాదిలోనే టెండర్లు సైతం ఆహ్వానించింది. కొంతమంది తవ్వకాలకు ముందుకొచ్చారు. అన్ని రకాల అనుమతులు పూర్తయితే ఏడాది తర్వాత బంగారు మైన్సు తవ్వకాలు ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే ఇందులో ఎంత మందికి ఉపాధి లభిస్తుందో చూడాల్సి ఉంది. అదేవిధంగా జిల్లాలో వజ్రాల తవ్వకాలపైనా అనేక సంస్థలు అన్వేషణలు చేపడుతూనే ఉన్నాయి. పూర్తి స్థాయిలో గుర్తించి తవ్వకాలు ఎప్పుడు మొదలు పెడతారన్నది చూడాల్సి ఉంది.



'అనంత'మైన చరిత్ర



విస్తారంగా అటవీ ప్రాంతం
కావాల్సినంత వ్యవసాయ భూమి
అపారమైన ఖనిజ సంపద



పెన్నా నది



పెనకచెర్ల జలాశయం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం పేరు మొదలుకుని జిల్లా ఏర్పాటు వరకూ అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. విజయనగర రాజుల కాలంలో అనంతపురం అనే పేరు ఏర్పడినట్టు చరిత్రకారులు చెబుతారు. చిక్కవడియార్ పాలనలో మంత్రి బుక్క-1 హయంలో అనంతసాగరం చెరువు పేరు మీద అనంతపురం ఏర్పడిందని చెబుతుంటారు. బ్రిటీష్ పాలకులు వచ్చాక ఈప్రాంతం బళ్లారి జిల్లా కేంద్రంగా ఉంటూ వచ్చింది. 1882లో వారి పాలన హయంలోనే అనంతపురం జిల్లాగా ఏర్పడింది. ఇది ఏర్పాటైన తర్వాత 1910లో నైసర్గిక స్వరూపంలో మార్పులు జరిగాయి. వైఎస్ఆర్ కడప జిల్లా పరిధిలో ఉన్న కదిరి ప్రాంతంలోని పది మండలాలను అనంతపురం జిల్లా పరిధిలోకి తీసుకొచ్చారు. స్వాతంత్ర్యం అనంతరం భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సమయంలో బళ్లారికి ఆనుకుని ఉన్న రాయదుర్గం, బొమ్మనహాల్, గుమ్మగట్ట, డీ.హీరేహల్ మండలాలను అనంతపురం జిల్లాలోకి చేర్చారు. దీంతో దేశంలోనే అత్యధిక కలిగిన జిల్లాల్లో ఇదొక్కటి ఏర్పడింది. 19130 చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగిన అతిపెద్ద జిల్లాగా ఉండింది. ఐదు రెవెన్యూ డివిజన్లు, 63 మండలాలు ఉండేవి. 2019లో వైసిపి ప్రభుత్వం వచ్చాక తొలిసారిగి జిల్లాల పునర్విభజనను చేపట్టింది. 2022 ఏప్రిల్‌లో జిల్లాల పునర్విభజన చేపడుతూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అనంతపురం జిల్లా రెండుగా విడిపోయి ఇటు అనంతపురం, అటు సత్యసాయి జిల్లాగా ఏర్పడింది. కొత్తగా ఏర్పడిన అనంతపురం జిల్లా నైసర్గిక స్వరూపం చూస్తే 10204 చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగుంది. మూడు రెవెన్యూ డివిజన్లు, 31 మండలాలున్నాయి.

అటవీ ప్రాంతం

అనంతపురం జిల్లా పరిధిలో కేవలం 7.7 శాతమే అటవీ భూమి ఉంది. మొత్తం జిల్లా వైశాల్యం 10204 చదరపు కిలోమీటర్లు. అయితే అటవీ ప్రాంతం ఉంది కేవలం 790.06 చదరపు కిలోమీటర్లే. అది కూడా దట్టమైన అటవీ ప్రాంతం కాదు. పొదలు, చిన్నచిన్న గుబురులు కలిగిన ప్రాంతమే అధికంగా ఉంది. అది కూడా ముచ్చుకోట, నాగసముద్రం కొండ ప్రాంతాల్లోనే అత్యధికంగా విస్తరించి ఉంది. అతి తక్కువ అటవీ ప్రాంతమున్న జిల్లా కూడా ఇదే కావడం గమనార్హం.

నదులు-ప్రాజెక్టులు

జిల్లాలో ప్రధానంగా మూడు నదులు ప్రవహిస్తాయి. పెన్నా, చిత్రావతి, హగరీ నదులు ఉన్నాయి. పేరుకు నదులు ఉన్నా దశబ్ధకాలంలో ఒక్కసారి కూడా వీటిల్లో నీటి జాడ కనిపించని పరిస్థితి. మూడు నదులు కూడా కర్నాటక ప్రాంతంలో పుట్టి అనంతపురం జిల్లా మీదుగా ప్రవహిస్తాయి. 2021లో చాలాకాలం తర్వాత ఈ నదులన్నింటిలోనూ నీటి ప్రవాహం కనిపించింది.

వ్యవసాయం

జిల్లా విస్తీర్ణం మొత్తం 25 లక్షల ఎకరాలుంటే 12.31 లక్షల ఎకరాలు సాగు భూమి ఉంది.ఇందులో అత్యధికం వర్షాధారం కిందనే ఉంటుంది. 3.32 లక్షల ఎకరాలకు సాగునీటి వసతి ఉంది. ఇందులో 82 శాతం బోరు బావుల కిందనే నీటి వసతి ఉంది. సాగునీటి వసతి ప్రాజెక్టుల ద్వారా ఉన్నది కేవలం 137031 ఎకరాలకు మాత్రమే ఉంది. అందులో చాలా వరకూ కోతలే ఉంటున్నాయి. తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ద్వారానే ఎక్కువ భాగం నీటి వసతి ఉంది. ఖరీఫ్ సీజన్‌లోనే వర్షాధారం కింద సాగయ్యే భూమియే అధికంగా ఉంటుంది. రబీ కేవలం మూడు లక్షల ఎకరాల్లోపే సాగవుతుంది.

అపారమైన ఖనిజ సంపద

అపారమైన ఖనిజ సంపదకు నెలవు అనంతపురం జిల్లా. రామగిరి ప్రాంతంలో బంగారం నిలువలుండగా, వజ్రకరువూరు ప్రాంతంలో వజ్రాల నిక్షేపాలున్నాయి. ఇవి కాకుండా లైమ్‌స్టోన్, బైరైటీస్, డొలమైట్, సీటెట్ వంటి ఖనిజాలు తాడిపత్రి ప్రాంతంలో ఉన్నాయి. ఇవి కాకుండా డీ.హీరేహల్ ప్రాంతంలో ఇనుప ఖనిజం నిలువలున్నాయి. గ్రానైట్, క్వార్జ్ వంటి ఖనిజ నిక్షేపాలూ విరివిగా ఉన్నాయి. బంగారు గనుల తవ్వకాలను తిరిగి పున: ప్రారంబించే ప్రక్రియ నడుస్తోంది. వజ్ర అన్వేషణ కూడా మరోవైపు కొనసాగుతోంది.

ఉన్నత స్థానాలకు నెలవు అనంత జెఎన్‌టియు




75 ఏళ్లు పూర్తి చేసుకున్న జెఎన్‌టియు - పరిశోధనల్లో టాప్ - దేశ, విదేశాల్లో విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురంలో జెఎన్‌టియు ఇంజినీరింగ్‌కు 75ఏళ్ల మహోన్నత చరిత్ర ఉంది. రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఈ కళాశాలలో విద్యాభ్యాసం చేసిన ఎందరో విద్యార్థుల వివిధ ప్రభుత్వ శాఖలు, పెద్దపెద్ద కంపెనీలు, విదేశాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. కొందరు పారిశ్రామికవేత్తలుగా ఎదిగారు. 1946లో మద్రాసు గిండీ ప్రాంగణంలో ప్రారంభించిన ఈ కళాశాల 1948లో అనంతపురం నగరానికి మార్చారు. అప్పటి వరకూ మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఈ కళాశాల శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపించడంతో 1972 అనుబంధంగా వరకూ కొనసాగింది. తర్వాత 1972లో హైదరాబాద్ కేంద్రంగా జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఏర్పడగా దాని అనుబంధ కళాశాలగా మారింది. యుజిసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఈ కళాశాల ఎందరో నిపుణులను, మేధావులను దేశానికి అందించి, సాంకేతిక విద్యారంగంలో రాష్ట్రంలో తనదైన విశిష్ట స్థానాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం రాయలసీమలోనే సాంకేతిక విద్యకు కేంద్రంగా విలసిల్లుతోంది.

వివిధ ఇంజినీరింగ్ కోర్సులు మరియు పాఠ్యప్రణాళిక

స్వయం ప్రతిపత్తి కలిగిన అనంత జెఎన్‌టియు కళాశాలలో ఆరు ఇంజినీరింగ్ విభాగాల్లో బీటెక్ కోర్సులను అందిస్తోంది. సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఈసీఈ, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్ వంటి ఎన్‌బిఎ అక్రిడిటేషన్ కలిగిన కోర్సులు కొనసాగుతున్నాయి. వీటితోపాటు వివిధ ఇంజినీరింగ్ విభాగాల్లో ఎంసిఎతో కలిపి పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు కూడా నడుస్తున్నాయి. ఈ ఇంజినీరింగ్ కోర్సులన్నీ నూతన విద్యావిధానం (2020) సూచనల మేరకు విద్యార్థుల్లో నైపుణ్యాలు, సామర్థ్యాలు, విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని పెంపొందించే విధంగా పాఠ్యప్రణాలికను రూపొందించారు. నూతన విద్యా విధానానికి అనుగుణంగా బీటెక్‌లో మైనర్ డిగ్రీ, ఆనర్స్ డిగ్రీల ద్వారా ఉద్యోగావకాశాలు మెరుగవుతున్నాయి. మారుతున్న విద్యావిధానాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలో ఆన్‌లైన్ విద్యను ప్రోత్సహించడం కోసం ఎంఒఒసిఎస్ (Massive Open Online Course) కూడా చేర్చారు. విద్యార్థులకు సమాజనం పట్ల బాధ్యతను పెంపొందించడానికి, సాంఘిక సమస్యల పట్ల అవగాహన కల్పించే విద్యలో భాగంగా ఎస్ఆర్‌పి (Society Relevant Project), సిడిపి (కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్)ను తప్పనిసరి అంశాలుగా రూపొందించారు. అదేవిధంగా విద్యార్థులు తమ విద్యార్జన కాలంలోనే ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడానికి ఇంటర్న్ షిప్ (వివిధ సంస్థల్లో రెండు నెలలు పనిచేయడం) తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. బెక్లింగ్ విశ్వవిద్యాలయం, స్వీడన్‌తో కళాశాల చేసుకున్న ఒప్పందం కారణంగా ఆయా ప్రత్యేకమైన బీటెక్ కోర్సులో (మూడు బ్రాచిల్లో) చేరిన విద్యార్థులు మూడు సంవత్సరాలు ఈ కళాశాలలో, నాలుగో సంవత్సరం స్వీడన్‌లో చదివి బీటెక్ పట్టా తీసుకునే అవకాశం ఉంది. విద్యార్థులు కావాలంటే మరో ఏడాదిపాటు స్వీడన్‌లోనే చదివి పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా కూడా పొందవచ్చు. వివిధ విభాగాల్లో అనేక మంది పరిశోధక విద్యార్థులు తమ పిహెచ్‌డీ పట్టా కోసం పరిశోధనలు చేస్తున్నారు.



ఉద్యోగావకాశాలు

ప్రతి సంవత్సరం వివిధ సంస్థలు ప్రాంగణ నియామకాల కోసం ఈ కళాశాలకు రావడం వస్తుంటారు. పేరొందిన వివిధ అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడి విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించడమే ఇందుకు కారణం. ప్రతి ఏడాది దాదాపు 500 మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఎంతోమంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లడంసర్వసాధారణం.

హాస్టళ్ల సౌకర్యం

కళాశాలలో చదివే విద్యార్థుల కోసం నాలుగు, విద్యార్థినుల కోసం రెండు వసతి గృహాలు ఉన్నాయి. ఇవి విద్యార్థుల పర్యవేక్షణలోనే నిర్వహిస్తుంటారు. ఈ హాస్టళ్లలో 1500 మంది విద్యార్థులు ఉంటారు. ఇందుకు ప్రతి విద్యార్థి రూ.2,500 నుంచి రూ.30వేల వరకూ చెల్లించాలి.

అధ్యాపక బృందం

కళాశాలలోని ప్రతి విభాగంలో అత్యధిక శాతం అధ్యాపకులు పిహెచ్‌డి పట్టాలు పొందిన వారే. వీరిలో అనేకమంది రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు, జాతీయ పురస్కారాలు పొందిన వారూ ఉన్నారు. అంతేగాకుండా ఉన్నత స్థాయి ప్రభుత్వ కమిటీల్లో నిపుణులుగా వ్యవహరించిన వారు, జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో తమ పరిశోధనా పత్రాలను ప్రచురించిన వారు ఉన్నారు. ఉదాహరణకు ప్రస్తుతం కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ (ఎంఒఆర్‌టిహెచ్) సహకారంతో రూ.1.70కోట్ల ప్రాజెక్ట్ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో చేపట్టారు. రహదారుల నిర్మాణంలో రబ్బరును వినియోగించి నాణ్యతను పెంపొందించి, ఖర్చు తగ్గించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం.

ఇతర వసతులు

విద్యార్థులు శారీరక, మానసిక వికాసం కోసం క్రీడలను ప్రోత్సహించడం కోసం విశాలమైన ఆట స్థలం, అధునాతనమైన జిమ్, యోగా సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థుల ఆరోగ్యం కోసం ప్రాథమిక వైద్యం అందించే డిస్పెన్సరీ కూడా కళాశాల ప్రాంగణంలోనే ఉంది. విద్యార్థులలో దాగి ఉన్న కళలు, నైపుణ్యాలను పెంపొందించడానికి స్టూడెంట్ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. వివిధ కార్యక్రమాలు నిర్వహించడం కోసం కళాశాలలో ఆధునికమైన ఏసి ఆడిటోరియం అందుబాటులో ఉంది. కళాశాల ప్రాంగణంలో 1 జీబీ వేగంతో ఇంటర్నెట్ సదుపాయం, అధునాతనమైన గ్రంథాలయం కూడా ఉంది.

పూర్వ విద్యార్థుల సహకారం

పూర్వ విద్యార్థుల సహకారంతో కళాశాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. మౌలిక సదుపాయాల కల్పన, ప్రయోగశాలల ఆధునీకరణ, ఉద్యోగ అవకాశాల కల్పన మొదలైన రంగాల్లో విశేషమైన కృషి జరుగుతోంది.



విద్య, ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యత

ఆచార్య రంగజనార్ధన, ఉపకులపతి, జెఎన్‌టియూఎ

అనంతపురం జెఎన్‌టియూ పరిధిలోని ప్రతి ఇంజినీరింగ్ కళాశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నాం. రంగాల్లో రాణించే విధంగా పాఠ్యాంశాలలో, బోధనలో సమూల మార్పులు తీసుకొచ్చాం. ఇందుకు అనుగుణంగా ఉపాధి కల్పనకు మల్టీనేషనల్ కంపెనీలతో ఎప్పటికప్పుడు చర్చించి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేస్తున్నాం. విద్యార్థులే సొంతంగా స్వశక్తితో పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసేందుకు వారికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తాం. ఇప్పటికే జెఎన్‌టియూ కళాశాలకు అన్ని బ్రాంచిలకు ఎన్‌బిఎ (నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్) సాధించాం. భవిష్యత్తులో న్యాక్ కూడా సాధించేందుకు కృషి చేస్తున్నాం.



డ్యుయల్ డిగ్రీ విధానాన్ని అమలు చేస్తున్నాం

సి.శశిధర్, రిజిస్ట్రార్, జెఎన్‌టియూఎ

అనంతపురం జెఎన్‌టియూ పరిధిలో విద్యను అభ్యసించే విద్యార్థుల సౌకర్యార్థం డ్యుయల్ డిగ్రీ విధానం (విదేశీ విద్య)ను అమలు చేస్తున్నాం. వీటితోపాటు పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రెండో ఏడాది నుంచే ప్రతి విద్యార్థీ ప్రాజెక్ట్‌ను సాధించే విధంగా ప్రోత్సాహం అందిస్తాం. విద్యా బోధనలకు అవసరమైన అధ్యాపకులను కూడా రాష్ట్ర ప్రభుత్వం నియమించేందుకు చర్యలు చేపట్టింది. అదే జరిగితే జెఎన్‌టియూ విద్యార్థులకు మరింత ఉపయోగం జరుగుతుంది.



క్రమశిక్షణ, సమయపాలనకు కృషి

ఎస్.వి.సత్యనారాయణ,

ప్రిన్సిపాల్ జెఎన్‌టియూ ఇంజనీరింగ్ కళాశాల

అనంతపురం జెఎన్‌టియూ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రతి విద్యార్థి, అధ్యాపకుడు క్లాస్ అవర్స్‌లో తప్పనిసరిగా తరగతి గదిలోనే ఉండే విధంగా చర్యలు తీసుకున్నాం. అందుకు అనుగుణంగా రోజువారీ పరిశీలన ఉంటుంది. కళాశాల పరిపాలనలో కూడా విద్యాభివృద్ధికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అందుకు యూనివర్సిటీ యంత్రాంగం సహకారం కూడా లభిస్తుంది.

నాలెడ్జ్ హబ్ మాంటి స్సోరీ విద్యాసంస్థలు

వంద శాతం 'పది' ఫలితాలు - సువిశాలమైన తరగతి గదులు.. నాణ్యమైన బోధన



సంగమేష్‌నగర్‌లోని మాంటిస్సోరి పాఠశాల

ప్రజాశక్తి -అనంతపురం

జిల్లాకేంద్రంలోని సంగమేష్‌నగర్, గుత్తి రోడ్డులోని మాంటిస్సోరి విద్యాసంస్థలు నాలెడ్జ్ హబ్‌గా నిలిచాయి. మధ్య తరగతి వర్గాల ప్రజల ఆశాదీపంగా పాఠశాలలు వెలుగొందుతున్నాయి. సువిశాలమైన తరగతి గదులతోపాటు నిష్ణాతులైన అధ్యాపక బృందంతో విద్యాబోధన సాగుతోంది. ప్రతి ఏటా పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నాయి. అలాగే ఐఐటి, ఒలింపియాడ్‌కి ఉపయోగపడే బోధన, డిజిటల్ పద్ధతుల్లో విద్య అందిస్తున్నాయి. దీంతోపాటు ఆటలు, కూచిపూడి, భరత నాట్యం తదితర విభాగాల్లో ప్రావీణ్యం కనబర్చేలను ప్రోత్సహిస్తున్నారు. ఈ



కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి



అనంతపురం గుత్తిరోడ్డులోని మాంటిస్సోరి పాఠశాల

సందర్భంగా కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అంకితభావం ఉన్న ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. అనాలసిస్, అప్లికేషన్ పద్ధతులలో విద్యాబోధన అందిస్తామన్నారు. సరళమైన రీతిలో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. క్రియేటివ్ యాక్టివిటీస్, కిడ్స్‌మేళా, ప్రాజెక్ట్ వర్క్స్, ఫీల్డ్ ట్రిప్స్ ద్వారా ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందిస్తున్నామన్నారు. రీజనింగ్, మెంటల్ మ్యాథ్స్‌ల కోసం ప్రైమరీ స్థాయి నుంచి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యారంగ మార్పులకు అనుగుణంగా విద్యను అందిస్తామని వివరించారు.

"కర్నాటక ప్రభుత్వం నిర్మించదలచిన అప్పర్ భద్ర ప్రాజెక్ట్ రాయలసీమ జిల్లాలకు మరణశాసనం లాంటిది. దీని వల్ల కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించి అప్పర్‌భద్ర నిర్మాణాన్ని ఆపించేలా కేంద్రంతో మాట్లాడాలి. లేకుంటే రాయలసీమ మరింత తీవ్రంగా నష్టపోతుంది". అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి తెలిపారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడారు.



అప్పర్ భద్ర నిర్మాణం రాయలసీమ జిల్లాలకు మరణశాసనం..!

ప్రజాశక్తి-మడకశిర

కృష్ణా, తుంగభద్ర నీటి లభ్యతపై ఆధారపడ్డ శ్రీశైలం ప్రాజెక్టు రాయలసీమ జిల్లాలకు జీవనాడి. ఎగువ రాష్ట్రమైన కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ వల్ల దిగువరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోకి తుంగభద్ర నీరు వచ్చే అవకాశం లేకుండా పోతుంది. నీటి లభ్యత తగ్గిపోవటం వలన కేవలం కష్ణానది నీటి పైన మాత్రమే శ్రీశైలం ప్రాజెక్టు ఆధారపడాల్సి వస్తోంది. తద్వార శ్రీశైలం ప్రాజెక్టు నీటి లభ్యత తగ్గిపోయి కేసీ కెనాల్ నిరుపయోగంగా మారిపోతుంది. కర్నూలు, కడప జిల్లాలో కేసీ కెనాల్ పైన ఆధారపడ్డ లక్షలాది ఎకరాల ఆయకట్టు రైతులు తాగునీరు లేక వేల గ్రామాల ప్రజలు అన్యాయానికి గురయ్యే అవకాశం ఉంది. అదేసమయంలో అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే తుంగభద్ర నీరు శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుకునే అవకాశం లేదు. దీంతో కేవలం కృష్ణా నది నీటి పైన మాత్రమే మనుగడ కొనసాగించే పరిస్థితుల్లోకి శ్రీశైలం ప్రాజెక్టు నెట్టివేయబడుతుంది. తద్వారా హంద్రీనీవా ఎత్తిపోతల పథకం నిర్వీర్యం అయ్యే ప్రమాదం పొంచి ఉంది. దీంతో అనంతపురం, చిత్తూరు జిల్లాలోనీ ఆయకట్టు రైతులు, ప్రజలు తాగు, సాగునీరు లేక కష్టాలు పడాల్సి వస్తుంది. శ్రీశైలం ప్రాజెక్ట్‌లో నీటి లభ్యత తగ్గిపోవటం వల్ల శ్రీశైలం విద్యుత్ కేంద్రం కూడా నిర్వీర్యం అయ్యే ప్రమాదం పొంచి ఉంది.

అప్పర్‌భద్రతో సీమకు నష్టం

కర్నూలు జిల్లాలోనీ సుంకేసుల ప్రాజెక్ట్‌లో నీటిలభ్యత తగ్గిపోయి కర్నూలు జిల్లాలో నిర్మించ తలపెట్టిన గుండ్రెవుల ప్రాజెక్ట్ నిర్మాణం నిర్వీర్యం అవుతుంది. ఎగువ రాష్ట్రమైన అప్పర్ భద్ర ప్రాజెక్ట్ వల్ల దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాయలసీమ జిల్లాలు



అయిన కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాల రైతులు, ప్రజలు తీవ్రమైన అన్యాయానికి గురయ్యే అవకాశం ఉంది. రాయలసీమకు మరణ శాసనం అయినటువంటి అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ ను అడ్డుకోవాల్సిన బాధ్యత వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపై ఉంది. రాయలసీమకు అన్యాయం జరుగుతుందని తెలిసినా కూడా అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణపై అటు కేంద్ర ప్రభుత్వం దగ్గరకానీ, ఇటు కర్నాటక ప్రభుత్వం దగ్గరకానీ ముఖ్యమంత్రి అభ్యంతరం వ్యక్తం చేయకపోవటం దుర్మార్గం. అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకొలేక పోవటం విచారకరం. ఇప్పటికైనా రాయలసీమ ప్రజల సాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణ పనులను ఆపించేలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలి.

వైసిపి పాలనీలో సీమకు తీరని ద్రోహం

2019 ఎన్నికల్లో కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లా ప్రజల ఆశీర్వాదంతో 49 ఎమ్మెల్యే స్థానాలు, 8 ఎంపీ స్థానాలు గెలుచుకున్న జగన్ మోహన్ రెడ్డి సీమ ప్రజల అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఉంది. గత నాలుగేళ్లుగా చూస్తే పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. రాయలసీమలోని 104 సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిలిపేసి రాయలసీమ ప్రాంతానికి తీరని ద్రోహం చేస్తున్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న అంబటి రాంబాబు సాగునీటి పెండింగ్ ప్రాజెక్టుల గురించి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై ఇప్పటి వరకు ప్రస్తావించిన దాఖలాలు నామమాత్రమే. కర్నాటక ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన అప్పర్ భద్ర ప్రాజెక్ట్ గురించి ఏమాత్రం మాట్లాడకపోవడం సిగ్గుచేటు. అదే సమయంలో జలవనరుల శాఖ పనులను పక్కనపెట్టి రోడ్ల పైన డాన్స్ చేస్తూ "నేను చేసింది డాన్స్ కాదు ఆనంద తాండవం" అంటూ భవిష్యత్తులో కూడా నేను ఇలానే డాన్స్ చేస్తాను అంటూ అంబటి రాంబాబు మాట్లాడడం ఎంతవరకు సమంజసమో ఆయనే ఆలోచించాలి. ఒక్కసారి అవకాశం ఇచ్చిచూద్దాం అంటూ వైసిపికి ఓటు వేసి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసిన పాపానికి నేడు రాష్ట్రంలో సాగునీటి రంగం పూర్తిగా చతికిలపడింది. అన్ని రంగాల్లో రాష్ట్రం వెనుకబాటుకు గురవుతోంది.

టిడిపితోనే రాష్ట్ర, సాగునీటి రంగాల అభివృద్ధి

రాష్ట్రమే తన ఇల్లుగా, రాష్ట్ర ప్రజలే తన కుటుంబ సభ్యులుగా బావించి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా జనం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. 74 సంత్సరాల వయస్సులో తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయుండా రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సాగునీటి ప్రాజెక్టు పనులు ముందుకు సాగాలన్నా మరోసారి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నిక అవాల్సిన అవసరం ఉంది. వెనుక బడిన రాయసీమ అభివృద్ధి కావాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు టిడిపిని ఆదరించాలి.

నాణ్యమైన గృహోపకరణాలకు నిలయం

తిరుమల ప్లేవుడ్స్

మేనేజింగ్ పార్టనర్స్ బిఎన్.రాజు, ఇ.శివప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జిల్లా ప్రజలకు నాణ్యమైన గృహోపకరణాలు అందించాలన్న ఉద్దేశంతో నగరంలోని చంద్ర ఆసుపత్రి రోడ్డులో తిరుమల ప్లేవుడ్స్ ఏర్పాటు చేసినట్లు మేనేజింగ్ డైరెక్టర్లు ఇ.శివప్రసాద్, బి.ఎన్.రాజు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా వెనుకబడిన ప్రాంతం అయినప్పటికీ ఇక్కడి ప్రజలు ఎక్కువ శాతం సొందింటి నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తారన్నారు. ఇందులో ప్రధానంగా ఇంటీరియల్ డిజైన్‌కు మరీ ప్రాధాన్యత ఇస్తారన్నారు. ఈ క్రమంలో వారి అభిరుచికి అనుగుణంగా అన్నిరకాల గృహోపకరణాలు అందించేందు ప్రముఖ సంస్థలతో ఆదీకృత డీలర్‌షిప్ తీసుకుని 2010 వసంవత్సరంలో తిరుమల ప్లేవుడ్స్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. తమ ప్లేవుడ్స్‌లో ప్రజల సరసమైన ధరల్లో నాణ్యమైన డోర్లు, ప్లేవుడ్ పరికరాలు, డోర్ లాక్స్, గ్లాస్ మెటీనియల్‌ను





తిరుమల ప్లేవుడ్స్ దుకాణం

అందిస్తున్నట్లు తెలిపారు. తిరుమల ప్లేవుడ్స్ ఏర్పాటు చేసి 13 సంవత్సరాలుగా ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన ఉత్పత్తులు తీసుకొస్తున్నట్లు వివరించారు. తమ కస్టమర్లను సతృప్తి వ్యక్తం చేయడమేగాకుండా వారికి తెలిసిన స్నేహితులు, బంధువులకు తమ సంస్థను పరిచయం చేసి తిరుమల ప్లేవుడ్స్ అభివృద్ధికి సహకరిస్తున్నట్లు తెలిపారు.

---

30 వసంతాలు పూర్తి చేసుకున్న రాధా ప్రింటర్స్

ముద్రణలో ఆధునికత...ఉపాధి కల్పనలో ముందజ
రాధాప్రింటర్స్ మేనేజింగ్ డైరక్టర్ టి.ప్రసాదరావు

ప్రజాశక్తి-అనంతపురం

అధునిక సాంకేతికత పెరుగుతున్న క్రమంలో ముంద్రణ, ఫొటోగ్రఫీ రంగాలు చాలా గడ్డు పరిస్థితులు ఎదుర్కొని మూత పడుతున్న క్రమంలో వీటికి భిన్నంగా అనంతపురం నగరంలోని సరోజి రోడ్డు లోని రాధా ప్రింటింగ్ ప్రెస్ 30 వసంతాలు వసంతాలు పూర్తి చేసుకొని వందలాది మంది ఉపాది కల్పిస్తుంది. ఇందుకుఆయాజమాన్యం అనుసరించిన విజయ రహస్యాలు ప్రజాశక్తితో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ టి.ప్రసాదరావు మాట్లాడుతూ గత 30 ఏళ్ల క్రితం చిన్న పాటి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటు చేసుకొని నమ్మకమైన వ్యాపారం నిర్వహించడంతో పాటు వినియోగదారులు కోరిన మేరకు పెళ్లి పత్రికల నుంచి అన్ని రకాల కరపత్రాలు, ప్రింటింగ్ బుక్స్, ప్రాజెక్ట్ వర్క్ బుక్స్ , ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు సంబంధించిన అన్ని రకాల ముద్రణలు నాణ్యతతో సరసమైన ధరలకు అందజేయడం వల్ల వినియోగదారులు తమను ఆదరించారని పేర్కొన్నారు. ఏ వ్యాపారమైన కస్టమర్ అభిరుచులకు అనుగుణంగా సమాయనుగుణంగా అందించగలిగితే ఆ వ్యాపారం వృద్ధి చెందుతుందన్నారు. దాన్ని


రాధిక ప్రింటర్స్ ఎమ్‌డి ప్రసాదరావు దంపతులు

ఆచరించడం వల్లే 30 ఏళ్లు విజయవంతంగా రాధా ప్రింటింగ్ ప్రెస్ నడుపుతున్నామన్నారు. తాను ఉపాధి పొందడమే కాకుండా రాజస్థాన్, గుజరాత్, తదితర రాష్ట్రాలకు చెందిన కార్మికులకు తమ ప్రింటింగ్ ప్రెస్ ద్వారా ఉపాధి కల్పిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత డిజిటలైజేషన్ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు అందుకు తమ వినియోగదారులు తోడ్పాటు అందించాలని కోరారు.

'విజయ' గాథ

ఏకంగా ప్రభుత్వంపైనే నిర్విరామ పోరాటం
రాష్ట్రంలోనే విలీనం కాకుండా నిలిచిన ఏకైక పాఠశాల



పాఠశాలకు తాళం వేసి ధర్నా చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు (పాతచిత్రం)


చెట్ల కింద చదువుకుంటున్న విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

అది జిల్లా కేంద్రానికి సుమారు వంద కిలోమీటర్ల దూరంలో కర్నాటక సరిహద్దున ఉన్న ఓ మారుమూల కుగ్రామం. నూతన విద్యా విధానంలో భాగంగా ఆ గ్రామంలోని పాఠశాలను మరో గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాలలో విలీనం చేశారు. అయితే దీన్ని వ్యతిరేకిస్తూ ఏకంగా ప్రభుత్వంపైనే తిరుగుబాటు చేసి విజయం సాధించారు ఆ పాఠశాల చిన్నారులు. అదే కుందుర్పి మండల పరిధిలోని మాయదార్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల.


విద్యార్థులతో సమావేశమైన అధికారులు



వాల్మీకి విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న విద్యార్థులు

ప్రభుత్వ జీవోపైనే తిరుగుబాటు

నూతన విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వం జీవో నెంబర్ 177 జారీ చేసింది. ఇందులో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 6, 7, 8 తరగతులను దానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తారు. అదేవిధంగా మాయదార్లపల్లి పాఠశాలలో చదువుతున్న 6, 7, 8 తరగతులను సమీపంలో ఉన్న బసాపురం పాఠశాలలో విలీనం చేశారు. మాయదార్లపల్లి నుంచి బసాపురానికి 3 కిలోమీటర్ల లోపు ఉన్నప్పటికీ మాయదార్లపల్లికి అనుబంధంగా కుంట, ఎన్.తోట అనే గ్రామాలు ఉన్నాయి. ఈ రెండు గ్రామాల నుంచి మాయదార్లపల్లికి 3 కిలోమీటర్లు, అక్కడి నుంచి బసాపురానికి 3 కిలోమీటర్లు కలిపి మొత్తం 6 కిలోమీటర్లు అవుతుంది. దీంతో మూడు గ్రామాలకు చెందిన విద్యార్థులు తాము బడి మానుకుంటామని తెగేసి చెప్పారు.

రాజకీయాలకు అతీతంగా ఏకమైన తల్లిదండ్రులు

మాయదార్లపల్లి లో రెండు రాజకీయ పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. అయితే అక్కడి ప్రధానోపాధ్యాయులు ఏపీఈఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్ సూచనతో మూడు గ్రామాలు పార్టీలకు అతీతంగా ఏకమై నాడు నేడు కార్యక్రమంలో సుందరంగా తీర్చిదిద్దిన పాఠశాలకు తాళం వేసి గేటుకు కంప కొట్టారు. మంత్రి ఉషశ్రీ చరణ్ తో పాటు జిల్లా కలెక్టర్, అధికారులు ఎంత నచ్చజెప్పినా విద్యార్థులు, తల్లిదండ్రులు ససేమిరా అన్నారు.

చెట్ల కిందే పాఠాలు

దాదాపు 72 రోజుల పాటు తాళం వేసిన పాఠశాల ఎదురుగా ఉన్న చెట్ల కిందే ఉపాధ్యాయులు ఎండ, వర్షాలను లెక్క చేయకుండా పాఠాలు బోధించారు. అయితే విలీనం చేసిన బసాపురం పాఠశాలకు విద్యార్థులు వెళ్లకపోవడం, పోరాటం పై మీడియాలో నిరంతరం కథనాలు వెలువడటంతో చివరకు ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. రాష్ట్రం మొత్తం మీద ఒక్క మాయదార్లపల్లి పాఠశాలకు మాత్రం విలీనం నుంచి మినహాయింపునిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ జీవోపైనే తిరుగుబాటు చేసి రాష్ట్రం మొత్తం మీద తమ పాఠశాలకు విలీనం నుంచి మినహాయింపు తెచ్చుకునేందుకు ఆ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేసిన పోరాటం మాత్రం చారిత్రాత్మకం.

రాయలసీమ ప్రజల్లో చెరగని ముద్ర.. థామస్ మన్రో

పాలన ఆదర్శప్రాయం
రైత్వారీ విధానంతో రెవెన్యూలో మార్పు
భారత సంస్కృతి పట్ల భక్తి, గౌరవం
పాలనా సౌలభ్యం కోసం తెలుగు నేర్చుకున్న వైనం


గుత్తిలోని మన్రో సమాధి

ప్రజాశక్తి- గుత్తి

సున్నితమైన రాయలసీమ సమస్యలను మాటతో కాక సేవతో పరిష్కారం చేసి చూపిన అతికొద్దిమందిలో సర్ థామస్ మన్రో ఒకరు. పరాయి పాలకుడైనా సీమ ప్రజల నిజ జీవన స్రవంతిలో మమేకమై ఉదార స్వభావం చాటుకున్నారు. 19వ శతాబ్దం తొలి దశలో నాటి కృష్ణదేవరాయలు కీర్తిని గుర్తుచేశారు. సీమకు ఒక రూపు కూర్చి వ్యథలు తీర్చే ప్రయత్నంలో సీమ ఒడిలోనే పరమపదించారు. ప్రజా సేవకు ఎల్లలు, హద్దులు లేవని నిరూపించిన పరిపాలనాదక్షుడు సర్ థామస్ మన్రో. 18, 19 శతాబ్దాల్లో బ్రిటిష్ కంపెనీ పరిపాలనా బాధ్యతలు నిర్వర్తించడానికి భారతదేశానికి వచ్చిన వారిలో మన్రో పేరెన్నిక గన్నవాడు. రాయలసీమ ప్రజల బాగోగుల కోసం అంకిత భావంతో సేవలందించి ఆదర్శ పురుషుడయ్యారు. ప్రజలకు ఎంతో ఆత్మీయతతో మహోన్నతమైన సేవలందించి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా సజీవంగా నిలిచిపోయారు. 1807వ సంవత్సరంలో దత్త మండలాలకు ప్రిన్సిపల్ కలెక్టర్‌గా వచ్చిన మన్రో రాయలసీమలో చెల్లాచెదురుగా ఉన్న తెలుగు ప్రాంతాలను 4 జిల్లాలుగా ఏర్పాటు చేసి వాటిని విభజించి రాయలసీమ స్వరూపాన్ని తీర్చిదిద్దారు. ఆయన కార్యాలయం ఆనాడు అనంతపురంలో ఉండేది. దత్త మండలాలను 37 తాలూకాలుగా విభజించారు. బళ్లారి, కోడికొండ, సిద్ధవటంలలో ఉన్న కలెక్టర్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించి కోడికొండను బళ్లారి జిల్లాలో కలిపి సిద్ధవటంలో ఉన్న కార్యాలయాన్ని కడపకు మార్చి, కడప జిల్లాగా రూపొందించారు. అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, మడకశిర, హిందూపురం సబ్ డివిజన్లను బళ్లారి ప్రాంతం నుంచి విడదీసి అనంతపురంలో ఏర్పాటు చేశారు. అప్పటికే పెద్ద జిల్లాగా ఉన్న కడప జిల్లా నుంచి కంభం, దూపాడు, కోవెలకుంట్ల ప్రాంతాలను విడదీసి కర్నూలు జిల్లాగా మార్చారు. కడప జిల్లా నుంచి వాయలపాడు, మదనపల్లెతో పాటు ఉత్తర ఆర్కాట్‌లోని మరికొన్ని ప్రాంతాలను కలిపి చిత్తూరు జిల్లాగా ఏర్పాటు చేశారు.


సర్ థామస్ మన్రో ఫైల్ ఫొటో

జమిందారీ వ్యవస్థను రద్దు చేసి రైతులకు ఉపయోగకరంగా రైత్వారీ పద్ధతిని ఆయన తన రెవెన్యూ విధానంగా రూపొందించారు. ఇది మన్రో విధానంగా చరిత్ర ప్రసిద్ధికెక్కింది. పంట కాలువలు, బావుల నిర్మాణానికి హితోధికంగా ప్రభుత్వ ధన సహాయాన్ని అందించారు. బీడు పడ్డ చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టారు. గండ్లు పడ్డ చెరువులకు మరమ్మతులు చేయించారు. అతను ఏ గ్రామనికి వెళ్లినా ఆ గ్రామ ప్రజలతో మొక్కలు నాటించి వనాలను పెంచమనేవారు. అందుకు ఆయన పారితోషికాలు కూడా ప్రకటించేవారు. ఈయన కలెక్టర్‌గా ఉన్నప్పుడు రాయలసీమలోని ప్రజలు కరువు కాటకాలతో తల్లడిల్లి పోతుంటే వారి బాధను చూడలేక ఉన్నతాధికారుల అనుమతి కోసం నిరీక్షించక అన్ని చర్యలూ తీసుకున్నారు. సీమలో అస్తవ్యస్తంగా ఉన్న న్యాయ వ్యవస్థతో పాటు పోలీసు యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేసి సక్రమ పద్ధతిలో పెట్టారు. జిల్లా, తాలూకా ప్రాంతాల్లో పాఠశాలలు ఏర్పాటు చేశారు. భారత సంస్కృతి పట్ల ఎనలేని భక్తి, గౌరవం ఉండేవి. తెలుగు వారితో సన్నిహిత సంబంధాలు పెంపొందించుకున్న ఆయన తెలుగు రాయడం, చదవడం, మాట్లాడడం నేర్చుకున్నారు. తెలుగు జిల్లాలో పని చేసే ప్రతి బ్రిటీష్ అధికారి తెలుగు భాషని ఖచ్చితంగా నేర్చుకోవాలి అనే నిబంధన పెట్టారు. ఫలితంగా ప్రజలు తమ బాధలు ఏమి చెబుతున్నారనే విషయం అధికారులకు, అధికారులు ఏం మాట్లాడుతున్నారనే విషయం ప్రజలకు అర్థమయ్యేది. తద్వారా సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేవి. పరాయి దేశీయుడైన మన్రో రాయలసీమ రైతుల, ప్రజల కష్టాలను చూచి ఆ కష్టాలు తానే అనుభవిస్తున్నట్లు నిత్యం చలించిపోయేవారు. ఆయన కింది అధికారులు, మన్రోపై ఈర్ష చెంది మన్రో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని బ్రిటీష్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న రాయలసీమ వాసులు బ్రిటీష్ ఉన్నతాధికారుల చర్య పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మన్రో నిర్మింపజేసిన గృహం ఒకటి నేటికీ గుత్తి పట్టణంలో ఉంది. ఆయన అధికారిక పర్యటనకు వచ్చిన ప్రతిసారీ అధికారులతో చర్చలు జరిపేవారు. ప్రస్తుతం ఆ విడిది గృహాన్నే మన్రో సత్రంగా పిలుస్తున్నారు. ఇది కూడా కొంత వరకూ శిథిలావస్థకు చేరుకుంది. మహోన్నతమైన వ్యక్తి అయిన సర్ థామస్ మన్రో కర్నూలు జిల్లా పత్తికొండ ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు "కలరా" వ్యాధి సోకి బాధపడుతూ, తిరుగు ప్రయాణంలో గుత్తి పట్టణానికి రాగా 1827 జూలై 6వ తేదీ గుత్తిలోనే తుది శ్వాస విడిచారు. మరుసటి రోజు అనగా 7వ తేదీ మన్రో పార్థివ దేహాన్ని గుత్తి కోట సమీపంలో సమాధి చేశారు. దీన్ని పునరుద్ధరించక పోవడం వల్ల సగభాగం శిథిలమైపోయింది. అతని సమాధి వద్దనే ఆ కాలంలో మరణించిన ఆంగ్లేయుల ఉద్యోగుల సమాధులు కూడా ఉన్నాయి. పురావస్తు శాఖ వారు వాటిని స్వాధీనం చేసుకున్నారే కాని మన్రో సమాధిని పునరుద్ధరించలేకపోయారు. రాయలసీమ ప్రజలకు ఎనలేని సేవలు అందించిన మన్రో స్మృతికి చిహ్నంగా సమాధిని పునరుద్ధరించాలి. ఆయన సేవలు అందరికీ ఆదర్శ ప్రాయం కావాలి. ఆయన పాలన నేటి పాలకులకు గురుబోధ కావాలి.



గుత్తిలోని మన్రో సత్రం


మాంటిస్సోరి విద్యా సంస్థలు
అనంతపురంలో ఒక అద్భుత విజ్ఞాన ప్రపంచం
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మధ్య తరగతి వర్గాల ప్రజల ఆశాదీపం
మాంటిస్సోరి విద్యా సంస్థలు
మా ప్రత్యేకతలు
✦ ప్రశాంత వాతావరణంలో విశాలమైన తరగతి గదులు.
✦ IIT, NET ఫౌండేషన్ కోర్సులతో పాటు Olympiad లకు ప్రత్యేక శిక్షణ.
✦ సామాజిక అవగాహన (Socil Awareness) పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులకు ప్రోత్సాహం, శిక్షణ.
✦ ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ మరియు సైబర్ ఒలంపియాడ్‌లలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ విజయాలు.
✦ రీజనింగ్ మరియు మెంటల్ మ్యాథ్స్‌ల కొరకు ప్రైమరీ స్థాయి నుండి ప్రత్యేక శిక్షణా తరగతులు.
✦ సెమినార్స్, డిబేట్స్, గ్రూప్ డిస్కషన్స్ ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుట.
సి.సూర్యనారాయణ రెడ్డి
కరస్పాండెంట్, మాంటిస్సోరి విద్యా సంస్థలు
మాంటిస్సోరి ఇంగ్లీష్ మిడియం స్కూల్
28-866, సంగమేష్ నగర్, అనంతపురం-515001,
ఫోన్:08554-240863, సెల్:9441092199.
మాంటిస్సోరి స్మార్ట్ స్కూల్
19/4/11-1 & 2, అరవేటి నగర్, గుత్తి రోడ్డు,అనంతపురం,
ఫోన్:08554-234399, సెల్:9491132788.


ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (APSEA)
ఉద్యోగుల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా మే 16-2021న ఆవిర్భావం
◆ ఉద్యోగుల సమస్యలు నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాజీలేని పోరాటమే APSEA లక్ష్యం.
◆ ఎ.పి.లోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు APSEA ని సాదరంగా ఆదరించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మీరు కూడా భాగస్వామ్యం కావాలని కోరుతున్నాము.
నల్లపల్లి విజయ్ భాస్కర్
APSEA రాష్ట్ర అధ్యక్షులు
సెల్: 9441143500.


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే ఆయుధంగా మలచి ప్రజా సంక్షేమం కోసం అలుపెరగని పోరు చేస్తున్న "ప్రజాశక్తి" దినపత్రిక 43వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా సంస్థ యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయ బృందానికి హార్దిక శుభాకాంక్షలు.
మీ.. అభిమాని
రాజీవ్ కాలనీ, అనంతపురం


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే ఆయుధంగా ప్రజా సమస్యల లక్ష్యంగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న ప్రజాశక్తి దినపత్రికకు, యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
మీ.. శ్రేయోభిలాషి


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఆచార్య హేమచంద్రారెడ్డి గారు
చైర్మన్
ఏ.పి. ఉన్నత విద్యా మండలి
శ్రీ ఆచార్య జి.రంగజనార్ధన గారు
ఉప కులపతి
JNTUA అనంతపురం
శ్రీ ఆచార్య ఎం.విజయ్‌కుమార్ గారు
రెక్టార్
JNTUA అనంతపురం
శ్రీ ఆచార్య సి.శశిధర్ గారు
రిజిస్ట్రార్
JNTUA అనంతపురం
అనంతపురం జెఎన్‌టియూ అభివృద్ధికి సహకారం అదిస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మెన్ శ్రీ ఆచార్య హేమచంద్రారెడ్డి గారికి , విశేషంగా కృషిచేస్తున్న జెన్.టియూ ఉపకులపతి ఆచార్య శ్రీ రంగజనార్ధన్ గారికి మరియు రెక్టార్ శ్రీ ఆచార్య విజయ్‌కుమార్ గారికి, రిజిస్ట్రార్ శ్రీ ఆచార్య శశిధర్ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.
నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురిస్తూ , ప్రజలకు అండగా ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ అందరి మన్ననలను పొందుతున్న ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో....
మీ... శ్రేయోభిలాషి
Dr.T.NARAYANA REDDY
M.A.,M.B.A.,Ph.D.,
Professor & Head
School of Management Studies Jntua


నాణ్యమైన విత్తనం ఎన్నుకో....
అధికదిగుబడి సాధించుకో రైతన్నా...
APSSDC
పత్రిక రంగంలో ప్రజాశక్తి విశిష్టపాత్ర పోషిస్తుంది... ప్రజాశక్తి దినపత్రిక అనేక రంగాల్లో ఉన్న లోటుపాట్లను ఎత్తిచూపుతూ నిరంతరం సమాజ అభివృద్ధికి పాటుపడుతూ ప్రజల మద్దతుతో నడవడం అభినందనీయం....
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
43వ వార్షికోత్సవం
ఏపీసీడ్స్ ఎల్లప్పుడు అన్నదాత సేవలో...


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఆచార్య హేమచంద్రారెడ్డి గారు
చైర్మన్
ఏ.పి. ఉన్నత విద్యా మండలి
శ్రీ ఆచార్య జి.రంగజనార్ధన గారు
ఉప కులపతి
JNTUA అనంతపురం
శ్రీ ఆచార్య ఎం.విజయ్‌కుమార్ గారు
రెక్టార్
JNTUA అనంతపురం
శ్రీ ఆచార్య సి.శశిధర్ గారు
రిజిస్ట్రార్
JNTUA అనంతపురం
అనంతపురం జెఎన్‌టియూ అభివృద్ధికి సహకారం అదిస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మెన్ శ్రీ ఆచార్య హేమచంద్రారెడ్డి గారికి , విశేషంగా కృషిచేస్తున్న జెన్.టియూ ఉపకులపతి ఆచార్య శ్రీ రంగజనార్ధన్ గారికి మరియు రెక్టార్ శ్రీ ఆచార్య విజయ్‌కుమార్ గారికి, రిజిస్ట్రార్ శ్రీ ఆచార్య శశిధర్ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.
నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురిస్తూ , ప్రజలకు అండగా ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ అందరి మన్ననలను పొందుతున్న ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో....
మీ... శ్రేయోభిలాషి
శ్రీమతి ఆచార్య పి. సుజాత,
Director
Foreign Affairs & Alumni Matters


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఆచార్య హేమచంద్రారెడ్డి గారు
చైర్మన్
ఏ.పి. ఉన్నత విద్యా మండలి
శ్రీ ఆచార్య జి.రంగజనార్ధన గారు
ఉప కులపతి
JNTUA అనంతపురం
శ్రీ ఆచార్య ఎం.విజయ్‌కుమార్ గారు
రెక్టార్
JNTUA అనంతపురం
శ్రీ ఆచార్య సి.శశిధర్ గారు
రిజిస్ట్రార్
JNTUA అనంతపురం
అనంతపురం జెఎన్‌టియూ అభివృద్ధికి సహకారం అదిస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మెన్ శ్రీ ఆచార్య హేమచంద్రారెడ్డి గారికి , విశేషంగా కృషిచేస్తున్న జెన్.టియూ ఉపకులపతి ఆచార్య శ్రీ రంగజనార్ధన్ గారికి మరియు రెక్టార్ శ్రీ ఆచార్య విజయ్‌కుమార్ గారికి, రిజిస్ట్రార్ శ్రీ ఆచార్య శశిధర్ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.
నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురిస్తూ , ప్రజలకు అండగా ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తూ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ అందరి మన్ననలను పొందుతున్న ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో....
మీ... శ్రేయోభిలాషి
Dr.S.CHANDRA MOHAN REDDY
Associate Professor
Head of The Department ECE
Jntua Collage of Engineering
Ananthapuramu.



ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తున్న అనంత రైతు సోదరులకు, వ్యవసాయ అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినాయకచవితి శుభాకాంక్షలు మరియు ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
యం.రవి
అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్
అనంతపురం డివిజన్
జె.శశికళ
మండల అగ్రికల్చర్ ఆఫీసర్
అనంతపురం రూరల్
అనంతపురం రూరల్ మండల రైతులు

గుత్తి కోట... నాటి చరిత్ర.. రాజుల వైభవం.. అనాటి ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే అద్భుత కట్టడం. కళ్లు చెదిరి అబ్బురపరిచేలా అక్కడి కట్టాడాలు ఉన్నాయి. రాజుల పాలనను కళ్లముందు నిలిపేలా కోట కన్పిస్తుంది. అలనాటి రతనాల సీమగా పిలువబడే నేటి రాయలసీమ చరిత్ర ప్రసిద్ధిగాంచినది గుత్తికోట. కర్నూలు, అనంతపురం జిల్లాల సరిహద్దులో గుత్తి పట్టణానికి తూర్పు దిశలో 300 మీటర్ల ఎత్తున కొండలపై నిర్మించిన గుత్తి కోట శతాబ్దాల చరిత్రకు ప్రతీకగా విలసిల్లుతోంది. ఆంధ్రుల పరాక్రమ వైభవానికి, శిల్పుల సౌధ నిర్మాణ కళా కౌశలానికి సాక్షిగా నిలుస్తోంది.



నాటి చరిత్ర వైభవం

గుత్తికోట నిర్మాణం



- కళ్లు చెదిరేంతలా కట్టడాలు
- నేటికీ చెక్కుచెదరని నిర్మాణాలు
- ప్రభుత్వం స్పందిస్తే పర్యాటక కేంద్రంగా

ప్రజాశక్తి-గుత్తి

గుత్తి కోట మూడు వైపులా భారీ విస్తీర్ణంలో నిర్మించారు. ప్రారంభంలోనే పెద్ద కందకం ఉన్నట్లు సాక్ష్యంగా కోట ప్రారంభం అవుతుంది. దీన్ని దాటిన తరువాత సింహద్వారం, నగరేశ్వర ఆలయం కూడా చెక్కు చెదరలేదు. రెండవ ద్వారం దాటి పైకి వెళ్లగానే సైనికుల కవాతుకు ఉద్దేశించిన విశాలమైన మైదానం ఉంది. అక్కడే గజశాలలు, అశ్వశాలలు ఉన్నాయి. గుర్రాలు, ఏనుగులు నీరు తాగడానికి పెద్ద బావి ఉంది. మరికొన్ని ద్వారాలు దాటితే రాజోద్యుగుల నివాస గృహాల ఆనవాళ్లు కనిపిస్తాయి. కోటలో హిందూ రాజులు నాట్యశాల గానూ, మహమ్మదీయుల మసీదు గానూ ఉపయోగించే రంగమండపం ఉంది. వాటిలో వర్ణ చిత్రాలు నేటికీ వన్నె తగ్గలేదు. మండపం దాటగానే రాజకీయ సౌందర్యాన్ని పుచ్చుకున్న ఒక మండపం ఉంది. దాన్ని బేగం మహల్ లేదా భోగం మహల్ అంటారు. దాని సమీపంలో మురారిరావుగద్దె, సభా భవనం తదితర భవనాలు ఉన్నాయి. దీన్ని దాటాక ఖిల్లా అనే శిఖరాగ్ర భాగం ఉంది. అక్కడి నుంచి చూస్తే చుట్టూ 50 కిలోమీటర్ల వరకు కనిపిస్తుంది. పద్ధతి ప్రకారం శత్రువులను దెబ్బతీయడానికి అనుగుణంగా కోటను నిర్మించారు. ప్రాకారంపై నుంచి శత్రువులకు కనిపించకుండా దాక్కొని కోట దెబ్బతినకుండా రాళ్ల దొర్లించడానికి వీలుగా నిర్మాణం జరిగింది. దుర్గంలో మంచినీటికి 101 బావులు ఏర్పాటు చేశారు. ఈ దుర్గం నిర్మాణం వైశిష్ట్యాన్ని చూసిన విల్స్ అనే చరిత్రకారుడు క్షామం, మోసం ఇవి రెండూ మాత్రమే దుర్గాన్ని లొంగదీయగలవని తన పుస్తకంలో వాఖ్యానించాడు.



గుత్తికోటలో కోడిగుడ్డు బావి



రంగమండపం..

చరిత్ర ఇలా...

గుత్తికోటకు చరిత్ర ఘనంగానే ఉంది. ఇక్కడ తొలి శాసనాలు కన్నడం, సంస్కృతంలో ఉన్నాయి. అవి 7వ శతాబ్ధం నాటివని అంచనా. ఒక శాసనంలో ఈ కోట పేరు గధగా ఇవ్వబడింది. విజయనగర చక్రవర్తి బుక్కరాయల శాసనంలో గుత్తి కోట దుర్గ రాజముగా కీర్తించబడింది. క్రీస్తు పూర్వం 2005 నుంచి 900 వరకు గుత్తి దుర్గంలో జన నివాసాలు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. రాతి యుగం అవశేషాలు కొన్ని తవ్వకాల్లో బయటపడ్డాయి. అలనాటి మనుషులు నివాసం ఉన్న గుహలను బ్రిన్ పూల్ అనే బ్రిటిష్ వ్యక్తి బహిరంగ పరిచాడు. అనాటి పనిముట్లు శిథిలాలు ఉరవకొండ మండలంలోని లత్తవరం, విడపనకల్లు మండలంలోని కరకముక్కల ప్రాంతాల్లో కూడా బయటపడ్డాయి. క్రీ.పూ.260 నుంచి మాత్రం దీని విశేషాలు క్రమ పద్ధతిలో వెలుగులోకి వచ్చాయి.

ఈ ప్రాంతాన్ని క్రీ.పూ.220 నుంచి 200 వరకు శాతవాహనులు పాలించినట్లు తెలుస్తోంది. అనంతరం బాదామి చాళుక్యులు, రాష్ట్రకూటులు, పశ్చిమ గంగమ రాజులు, పశ్చిమ చాళుక్యులు పాలించారు. కాగా కోట గోడను 11, 12వ శతాబ్దంలో చాళుక్యులు నిర్మించినట్లు తెలుస్తోంది. కోటలో కనిపించే సంస్కృత శ్లోకాన్ని బట్టి హరిహర బుక్కరాయలు గుత్తిని రాజధానిగా చేసుకుని పాలించినట్లు తెలుస్తోంది. బుక్కరాయల కాలంలోనే కోట కీర్తని సంతరించుకుందని తెలుస్తోంది. విజయనగర రాజుల హయాంలో కోటతో గొప్ప వెలుగు పొందింది. నరసింహరాయులు హయాం నుంచి వారి స్వాధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది. విజయనగర పాలకుల చిహ్నామైన గజలక్ష్మి చిత్రం అన్ని ద్వారాలపై ప్రముఖంగా కనిపిస్తుంది. రాయల మరణానంతరం వారసత్వ తగాదాల వివాదంలో గుత్తి కోటకు చాలా ప్రాముఖ్యత ఏర్పడింది. అప్పాజీగా ప్రసిద్ధుడైన తిమ్మరుసు తన బాల్యాన్ని గుత్తిలో గడిపినట్లు ఆధారాలు ఉన్నాయి. విజయనగర రాజుల వివాదంలో సామ్రాజ్యానికి వారసులైన సదాశివరాయలను మంత్రి శలకం తిమ్మయ్య కుట్రచేసి ఈ కోటలోనే బంధించాడు. తరువాత రామరాయలు గుత్తిపై దండెత్తి వచ్చి సదాశివరాయులను విడిపించాడు.

విజయనగర సామ్రాజ్య పతనానంతరం బీజాపూర్ నవాబులు పాలించారు. క్రీ.పూ.1650 ప్రాంతంలో నల్గొండ నవాబులు కుతుబ్ షాహి అధికారులైన మీర్ జుంబ్లా అనేక నెలలు ముట్టడి తరువాత కోటను స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం ఔరంగజేబు దాడుల్లో గుత్తి మొగలాయిల వశమైంది. క్రీ.పూ.1750 ప్రాంతంలో మరాఠీరాజు గుత్తిని స్వాధీనం చేసుకొన్నాడు. క్రీ.శ 1762లో హైదర్ ఆలీ గుత్తిపై దండెత్తి ఆరు నెలలు ముట్టడి సాగించినా గెలుపొందలేక వెనుదిరిగి మరో దండయాత్రలో స్వాధీనం చేసుకొన్నాడు.



గుత్తిలోని ఎనుగుల శాల..

ప్రభుత్వాలు స్పందిస్తే మరింత ప్రాచుర్యంలోకి...

ఇంతటి ఘన చరిత్ర ఉన్న గుత్తి కోట పరిరక్షణలో ప్రభుత్వాల నిర్లక్ష్యం ఉందనే చెప్పాలి. భావి తరాలకు చరిత్రను అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అందులోనూ గుత్తికోట లాంటి చరిత్ర కలగిన కోటను నేటి విద్యార్థులకు తెలియజేయాలి. గుత్తి కోట పరిరక్షణకు ఇప్పటి వరకు ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు నామమాత్రమే అని చెప్పాలి. ఇక్కడి స్థానికులు, గుత్తికోట పరిరక్షణ కమిటీ నాయకులు మాత్రం సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్నారు. అయినా అక్కడి నుంచి పెద్దగా స్పందన రావడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్పా గుత్తికోట పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. చరిత్ర వైభవాన్ని తెలిపే గుత్తికోటను భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్



2017 ఆగస్టు 7వ తేదీ ప్రజాశక్తి ఎడిషన్ మొదటి పత్రికను విడుదల చేస్తున్న అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు, కవులు, ప్రజాశక్తి సిబ్బంది

ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధి క్రమంలో భాగంగా 2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్ధేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ గేయానంద్, కలెక్టర్ వీరపాండియన్, ఎస్పీ అశోక్‌కుమార్,పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఒక్క రోజు కూడా పత్రిక ముద్రణను ఆపకుండా పాఠశాలకు చేరవేసింది.



ప్రజాశక్తి ప్రింటింగ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అప్పటి మంత్రి కాలవ శ్రీనివాసులు


జోహార్ రాజన్న!
ప్రతి పల్లె గుండె చప్పుడు.
అన్నదాతల ఆపద్బాంధవుడు మన రాజశేఖరుడు
ప్రజల కోసం పుట్టి..
ప్రజల పక్షానా నిలిచి...
ప్రజలతో కలిసే పయనంలో..
అశువులు బాసిన..
అందరి బంధువు..
ప్రజానేత, మహానేత దివంగత
డా॥వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారికి
14వ వర్ధంతి నివాళులు
DC GROUP
Rebuild the Dream
DAKSHA CONSTRUCTIONS
ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి
వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు
అనంతపురం


రవి
వ్యవసాయశాఖ డివిజన్ అధికారి, అనంతపురం
జె. శశికళ
మండల వ్యవసాయాధికారిణి, అనంతపురం
ప్రజాశక్తి
43
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
దినపత్రిక
43వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనంతపురం జిల్లాను అభివృద్ధిపథంలో పయనింప చేస్తున్న ప్రజా ప్రతినిధులకు, అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు... ప్రతి అక్షరం ప్రజానపక్షం అన్న నినాదంతో పయనిస్తున్న ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు
ఎన్.ఆర్. ఫర్టిలైజర్స్,అనంతపురం














SL.NO	PLOT SIZES	PLOT AREA IN SQ. YARDS	NO. OF PLOTS
1	60'0" X 36'0"	240.00	73
2	50'0" X 36'0"	200.00	47
3	41'0" X 33'0"	150.33	116
4	OTHER SIZE PLOTS	-	56
	TOTAL PLOTS		292